


# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY





బుధవారం 09-09-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 148 రూ॥ 6.00





# లీడర్లే డిఫాల్టర్లు.. ప్రభుత్వానికి దమ్కీ ఇస్తున్నారు?

## సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌పై మిల్లర్ల మితిమీరిన వ్యాఖ్యలు




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


## కమిషనర్ స్టీఫెన్ పై తప్పుడు ప్రచారం చేస్తున్న దొంగ మిల్లర్లు.

- మిల్లింగ్ ఆపేస్తామని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు!
- కట్టుకథ లు చెప్పి తప్పించు కోవాలనుకుంటున్నారు?
- ప్రభుత్వాన్ని తప్పుతోవ పట్టించాలని చూస్తున్నారు!
- మీడియా సమావేశం లో పాల్గొన్న వాళ్లలో మెజారిటీ డిఫాల్ట్ మిల్లర్లే!
- ప్రభుత్వం మీద మిల్లర్లను ఉసిగొలిపిన ఆ ఉన్నతాధికారి ఎవరు?
- ఏ అధికారి అండ చూసుకొని మీడియా సమావేశంలో సీఎం రేవంత్ పై మిల్లర్లు చిందులు తొక్కారు.
- రాష్ట్ర స్థాయిలో మిల్లర్ల అసోసియేషన్ నాయకులే పెద్ద డిఫాల్టర్లు!
- ప్రభుత్వ పెద్దలకు సన్నిహితులు?
- అయినా ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తున్న వాళ్లే!
- బకాయిలు ఎగ్గొట్టి తిరుగుతున్న వాళ్లే
- వేల కోట్లు బకాయిలు ఉన్నవాళ్లే?
- రెండు నెలల గడువు కోరి తప్పించుకుందామనుకుంటున్నవాళ్లే!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- పైగా టెండర్ ప్యాడి బకాయిలలో కీలకమైన వ్యక్తులే?
- చిన్న మిలర్లను చంపేయాలని చూస్తున్న వాళ్లే?
- చితికి పోయిన చిన్న మిలర్లను తొక్కేయాలని చూస్తున్న వాళ్లే?

హైదరాబాద్, నేటిధాత్రి:

మెచ్చుకొని మెడల మీద వేసుకుంటే జారి జబ్బల మీద పడ్డారని ఓ సామెత. సరిగ్గా తెలంగాణలోని కొంత మంది బడా రైస్‌మిల్లర్ల పరిస్థితి అలాగే వుందని అంటున్నారు. పేరు పెద్దపెద్ద మిల్లర్లు వాళ్లు. తెలంగాణలో చిన్న చిన్న మిల్లర్లంతా కలిసినా లేనంత బకాయిలు ఆ మిల్లర్ల వద్దనే వున్నాయనేది ఓవాదన. అలాంటి మిల్లర్లు ఇప్పుడుఏకంగా ప్రభుత్వాన్నే ప్రశ్నించే స్థాయికి చేరుకున్నారు. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేసే పరిస్దితి వచ్చారు. ప్రభుత్వం తమకు ఎలాంటి ఇబ్బంది కల్గించినా సరే ఈసారి మిల్లింగ్ ఆపేస్తామని ఏకంగా దమ్కీ ఇచ్చే దశకు చేరుకున్నారు. తాజాగా కొంత మంది డిఫాల్టు మిల్లర్లు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీచేశారు. ఓ వైపు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు సాగుతున్న వేళ తాము కూడా ప్రభుత్వానికి వ్యతిరేకం అనే సంకేతాలు పంపితే ప్రభుత్వం వెనుకడుగు వేస్తుంది అనుకున్నట్లున్నారు. అసెంబ్లీ సమావేశాలు సాగుతున్న సమయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం తమను వేదిస్తోందన్న మాటలు చెబితే ప్రతిపక్షాలకు అస్త్రం అందించినట్లౌతుందని ఓ ఉన్నతాధికారి బకాయి బడా మిల్లర్లకు ఉచిత సలహా ఇచ్చినట్లు కూడా సమాచారం. దాంతో మీడియా సమావేశం తర్వాత కొంత అదే మిల్లర్లు ఆఫ్‌ద రికార్డు పేరుతో మీడియా ప్రతినిధులో మరోసారి చిట్ చాట్ నిర్వహించినట్లు కూడా తెలుస్తోంది. అందులో ఏకంగా సిఎం. రేవంత్‌రెడ్డి మీద నోరు పారేసుకున్నట్లు కూడా చెబుతున్నారు. సిఎం. రేవంత్ రెడ్డి మీద ఇష్టాను సారం మాట్లాడినట్లు కూడా తెలుస్తోంది. అంటే పదేళ్ల కాలంగా ప్రభుత్వం కళ్లు గప్పి బడామిల్లర్లంతా కలిసి వేల కోట్లు మింగారు. అంతే కాదు ఇందులోనే కొంత మంది ప్యాడీ టెంటర్లలో కూడా వున్న మిల్లర్లు వున్నారు. అటు ప్యాడీ టెండర్లలోనే వేల కోట్లు బకాయిలు వుండగా, ఈ మధ్య కాలంలో కూడా వందల కోట్లు బకాయిలు పడ్డారు. అయితే మిల్లర్ల అక్రమాల మీద, చేస్తున్న అరాచకాల మీద, నేటిధాత్రి గత పది సంవత్సరాలుగా అనేక వార్తా కథనాలు ఎప్పటికిప్పుడు రాస్తూ వస్తోంది. ఒకప్పుడు చిన్నాచితకా మిల్లులు నడుపుకునే కొంత మంది మిల్లర్లు తెలంగాణ పంటలు విసృతంగా పండడంతో వారి మిల్లులను మరింత పెంచుకున్నారు. బడా మిల్లర్లుగా మారిపోయారు. లక్షల పట్లు పండిస్తున్న రైతులు మాత్రం అక్కడే వున్నారు. రైతు కష్టం తెలియని మిల్లర్లు మాత్రం వందల కోట్లు సంపాదించున్నారు. ప్రభుత్వానికి వేల కోట్లు బకాయి పడ్డారు. అలా పదేళ్లుగా బకాయిలు చెల్లించకుండా పోవడంతో అవి కొండలా పేరుకుపోయాయి. వసూలుకు గుడి బండగా మారాయి. ప్రతిసారి మిల్లర్లు ఏదో ఒక సాకు చెప్పుకుంటూ బకాయిలు చెల్లించకుండా తప్పించుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా చూసి చూడనట్లు వసూలు చేస్తున్నారు. మిల్లర్ల గొంతెమ్మ కొరికలను గౌరవిస్తూనే వున్నారు. బకాయిలు వసూలు చేసే సమయంలో మిల్లర్లు ఎంత చెల్లిస్తే అంత తీసుకుంటూ ఉదారంగా ప్రభుత్వం వ్యహరిస్తూపోయింది. అదే అలవాటైన మిల్లర్లు చెల్లించేది పావలా, బాకాయి పెట్టేది బారాణ అన్నట్లు సాగింది. కొంత మంది బడా మిల్లర్లు ఏకంగా వేల కోట్లు వెనకేసుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం బకాయిలు వసూలు చేయాలని ప్రయత్నిస్తుంటే మిల్లర్లు గింజుకుంటున్నారు. లబోదిబో మంటున్నారు. ఎక్కడలేని బాధలు వెల్లగక్కుకుంటున్నారు. కట్టు కథలన్నీ చెబుతున్నారు. ఏకంగా ప్రభుత్వాన్నే తప్పుతోవ పట్టించే ప్రయత్నం ఎంతో చాకచక్యంగా అమలు చేస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన వాళ్లలో రాష్ట్ర స్థాయి మిల్లర్ల అసోసియేషన్ నాయకులే కావడం విషేశం. పైగా ఈ మిల్లర్లలో ప్రభుత్వ పెద్దలకు సన్నిహితులుగా వున్న వాళ్లే కావడం మరింత విచిత్రం. అలాంటి మిల్లర్లే ప్రభుత్వానికి వ్యతిరేకంగా హెచ్చరికలు జారీ చేశారు. మిల్లింగ్ ఆపేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. వీళ్లంతా బకాయిలు ఎగ్గొట్టి తిరుతున్న వాళ్లే కావడం గమనార్హం. ఓ వైపు తమ వద్ద 78లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వుందని చెబుతున్నారు. మరో వైపు ఫిజికల్ వెరిఫికేషన్ చేయొద్దని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి డిమాండ్లు గతంలో ఎవరూ చేయలేదు. చేసినట్లు దాఖలాలు కూడా లేవు. ఈ మిల్లర్ల డిమాండ్ విచిత్రంగా వుంది. ఇదిలా వుంటే వేల కోట్లు బకాయిలు వున్న ఈ మిల్లర్లే చిన్న చిన్న మిల్లర్ల మీద నిందలు మోపి వాళ్లకు దిక్కులేకుండా చేస్తారనే అపవాదు కూడా వుంది. ఏకంగా చిన్న మిల్లర్లను తొక్కేయాలని కూడా చూస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే చితికిపోయిన చిన్న మిల్లర్లను మరింత పాతాళానికి తొక్కాలని చూస్తున్నట్లు కూడా ఈ బడా మిల్లర్లే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఓవైపు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. మరో వైపు చిన్న మిల్లర్లను తొక్కేస్తున్నారు. మిల్లుల సామ్రాజ్యం ఏర్పాటు చేసుకొని గుత్తాధిత్యం చేయాలనుకుంటున్నారు. మిల్లర్ల వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. దాంతో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా వుంటుందనే ఎత్తుగడలు వేస్తున్నారు. ఇప్పటికే చిన్న మిల్లర్లకు, బకాయిదారులైన పెద్ద మిల్లర్లకు ఇప్పటికే ఎంతో అగాధం వుంది. చిన్న మిల్లర్లలో చాలా మంది ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు లేరు. వాళ్లంతా నిజాయితీగా తమ వ్యాపారం చేసుకుంటున్నారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసిన బడా మిల్లర్లు చేసిన ఓ డిమాండ్ మరీ వచిత్రంగా వుంది. ఐదేళ్లుగా మిల్లర్‌గా వున్న వాళ్ల జోలికి అదికారుల వెళ్లొద్దు. ఫిజికల్ వెరిపికేషన్ చేయొద్దని డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా మిల్లర్లను ఏర్పాటు చేసిన వాళ్లే ప్రభుత్వాన్ని మంచేసి వెళ్లిపోతున్నారని కొత్త కథ అల్లుతున్నారు. ఏ వ్యాపారమైనా కొంత కాలం చాలా నిజాయితీగా చేయాలనే ఏ వ్యాపారి అయినా కోరుకుంటాడు. గుర్తింపు తెచ్చుకోవాలని ఆరాట పడుతుంటారు. నమ్మకమైన వ్యాపారం చేయడానికే ఇష్టపడతారు. వ్యాపారంలో ఆరితేరిన తర్వాతే ఏ వ్యాపారి అయినా మోసాలకు పాల్పడుతుంటారు. కాని దశాబ్దాలుగా మిల్లర్లు నడుపుతూ వేల కోట్లు బాకాయిలు వున్న బడా మిల్లర్లు సుద్దపూసలట. కొత్తగా వ్యాపారంలోకి వచ్చిన వాళ్లే మోసాలు చేసి వెళ్లిపోతున్నారట. సహజంగా వ్యాపారం అచ్చి రాకపోతే ఆ వ్యాపారాన్ని వదిలేస్తారు. లేదా మానుకుంటారు. అంతే గాని లాభ సాటి వ్యాపారాన్ని ఎవరూ వదిలేసుకోవాలని అనుకోరు. నిలదొక్కుకునే ప్రయత్నమే చేస్తుంటారు. ఇలా తమ తప్పులను కప్పిపుచ్చుకునే క్రమంలో బడా మిల్లర్లు సాగిస్తున్న విన్యాసం ప్రభుత్వం కూడా గమనిస్తోంది. బడా మిల్లర్లు చేస్తున్న మరో విచిత్రమైన వాదన విపరీతంగా వుంది. రైతులు పండిస్తున్న ధాన్యంలో ఎక్కువగా నాసిరకం పంట దిగుబడిగా వస్తుందని అంటున్నారు. అసలు హైబ్రీడ్ పంటలంటేనే ఎక్కువ దిగుబడి. ఎక్కువ నాణ్యత. అనేది చిన్న పిల్లలను అడిగినా చెబుతారు. కాని కొంత మంది మిల్లర్లు మాత్రం హైబ్రీడ్ ధాన్యంలోఎక్కువగా నాసిరకం వస్తుందని సెలవిస్తున్నారు. దాంతో తాము నష్టపోతున్నామని అంటున్నారు. పంటలో నాణ్యత లేకపోవడం వల్ల మిల్లర్లు నష్టపోవడం అంటే ఏమిటో కూడా మరీ దుర్మార్గంగా వుంది. ఓ వైపు రైతులనుంచి బస్తాకు 6 నుంచి 7 కిలోలు అదనంగా తీసుకుంటున్నారన్నది జగమెరిగిన సత్యం. ఇన్ని రకాలుగా లబ్ధిపొందుతూ మిల్లర్లే గాయిగాయి చేయడాన్ని ఎవరూ సహించడం లేదు. పైగా మిల్లర్లు డబుల్ గేమ్ ఆడుతున్నారు. ఓ వైపు ధాన్యం వుందంటున్నారు? మరో వైపు ఫిజికల్ వెరిపికేషన్ వద్దంటున్నారు. పైగా ప్రభుత్వాన్ని శాసించే స్దాయికి చేరుకున్నారు. కోట్లు మింగి సుద్దపూసలమని చెబుతున్నారు. బడా బకాయి మిల్లర్లపై మీ నేటిధాత్రిలో త్వరలో వరుస కథనాలు..ఏ ఏ మిల్లర్ ఎంత బకాయి వున్నారు? వారి వద్ద వున్న స్టాక్ ఎంత? వంటి సమగ్ర వివరాలతో కూడిన సంచనల వార్తా కథనాలు త్వరలో...

- చిన్న మిలర్ల మీద అబండాలు మోపి తప్పించుకోవాలనుకుంటున్నవాళ్లే?
- మిల్లింగ్ చేయమని చెప్పడం కాదు, బకాయిలు చెల్లించాలి !
- ఫిజికల్ వెరిఫికేషన్ కు సహకరించాలి!
- ఫిజికల్ వెరిఫికేషన్ తప్పించుకునేందుకు మిల్లర్ల కొత్త నాటకం!
- నాణ్యమైన ధాన్యం రావడం లేదన్నది పచ్చి అబద్ధం!
- హైబ్రిడ్ పంటలలో నాణ్యత లేదనడం దుర్మార్గం.
- రైతు కష్టం దోచుకోవడం, ప్రభుత్వాన్ని మోసం చేయడం!
- రైతులనుంచి బస్తాకు 6 నుంచి 7 కిలోలు అదనంగా మిలర్లు తీసుకుంటున్నారనేది పచ్చి నిజం.
- మిల్లుల్లో ధాన్యం ఉందని చెబుతున్నది మిలర్లే!
- ఫిజికల్ వెరిఫికేషన్ చేయొద్దని డిమాండ్ చేస్తున్నది మిలర్లే!
- మిలర్ల డబుల్ గేమ్ లో ఏది నిజమో మిలర్లే చెప్పాలి.
- ప్రభుత్వాన్ని బెదిరించే స్థాయికి చేరుకున్నారు.
- వేల కోట్లు మింగారు.. సుద్దపూస ముచ్చట్లు చెబుతున్నారు.




నిష్పక్షపాత వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

వసంతాల ఆక్షరోద్యమం 2004-2026

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

బుధవారం 09-09-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 148 రూ॥ 6.00







# రణరంగాలుగా మారుతున్న అసెంబ్లీలు




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888





- ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న వైనం
- ప్రజాసమస్యల స్థానంలో వ్యక్తిగత దూషణలు
- రాజకీయ మైలేజీ కోసం బాహాబాహీలకు వెనుకాడని వైనం
- దక్షిణాది రాష్ట్రాల్లో పడిపోతున్న రాజకీయ విలువలు
- కుల దూషణలు, బూతులు సర్వసాధారణమైపోయాయి
- వ్యక్తిగత ప్రతిష్టను హననం చేయడం ఒక రివాజుగా మారింది
- అధికారం తప్ప ప్రజాసమస్యలు పట్టని దుస్థితి
- హద్దులు దాటుతున్న దూషణలు
- సభా విలువల వలువలు ఊడదీస్తున్న దౌర్భాగ్యం
- అక్రమ వ్యాపారాల రక్షణకోసం రాజకీయాల్లోకి
- ఇక నైతిక విలువలకు స్థానమెక్కడ?
- ఓట్ల కొనుగోళ్లతో ప్రజల నోళ్లు మూయిస్తున్న వైనం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు దేవాలయాలుగా భావించే చట్టసభలు (అసెంబ్లీలు) నేడు రాజకీయ రణరంగాలుగా మారుతున్నాయి. ప్రజాసమస్యలపై లోతైన చర్చలు జరగాల్సిన చోట పరస్పర ఆరోపణలు, కుల దూషణలు, బూతులు తిట్టుకోవడం, స్పీకర్ పోడియంను ముట్టడించడం మరియు మార్షల్స్ ప్రయోగాల వంటి దురదఅష్టకర సంఘటనలు నిత్యకఅత్యంగా మారిపోయా యి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు అసెంబ్లీలలో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం పాలయ్యేలా చేస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు రోజుకు లక్షలాది రూపాయల ప్రజాధనం ఖర్చవుతుంది.కానీ ప్రస్తుత సభలు ఎలా నడుస్తున్నాయో ఈ క్రింది పోలిక ద్వారా అర్థం చేసుకోవచ్చు. ఆదర్శవంతమైన అసెంబ్లీలో నిరుద్యోగం, రైతాంగ సమస్యలు, విద్య, వైద్యం, బడ్జెట్ కేటాయింపులు, బిల్లులపై లోతైన చర్చలు జరగడమే కాదు అవసరమైన సవరణలు (గతంలో తెలంగాణ బడ్జెట్ సెషన్‌లో 82 గంటల్లో 10 బిల్లులపై చర్చలు జరిగాయి)లు కూడా చేపట్టవచ్చు. స్పీకర్ తటస్థంగావ్యవహరిస్తూ అధికార, విపక్షాలకు సమాన అవకాశాలు ఇస్తారు. కానీ నేడు పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా వుంది. వ్యక్తిగత దూషణలు, కుల రాజకీయాలు, పాత కక్షలు, పార్టీ ఫిరాయింపులపై రచ్చ, గంటల తరబడి సభ వాయిదాలు, కేకలు, మైకులు కట్ చేయడం, స్లోగన్లు ఇచ్చుకోవడం సర్వసాధారణమైపోయింది. స్పీకర్లను టార్గెట్ చేయడం, స్పీకర్లు ప్రతిపక్షాలపై ఏకపక్షంగాసస్పెన్షన్ వేటు వేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.
పూర్వం చట్టసభల్లో వాడీవేడి చర్చలు, మేధోపరమైన వాదనలు జరిగేవి. కానీ నేడు "నువ్వెంత అంటే నువ్వెంత" అనే స్థాయికి రాజకీయాలు దిగజారాయి. బూతులు, వీధి రౌడీలను తలపించే భాష శాసనసభల రికార్డుల్లోకి ఎక్కుతోంది. నిరుద్యోగ భఅతి, ఫీజు రీఇంబర్స్ మెంట్ బకాయిలు, మౌలిక వసతుల కల్పన వంటి అసలైన ప్రజాసమస్యలపై ప్రశ్నలు అడిగే సమయాన్ని రాజకీయ వ్యూహాల కోసం, ప్రత్యర్థులపై బురద జల్లడానికే కేటాయిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు వాడాల్సిన మార్షల్స్‌ను, ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి లేదా ప్రతిపక్షాలు సభను అడ్డుకోవ డానికి భౌతిక అస్త్రాలుగా మార్చడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం). చట్టసభల్లోనే కులాల పేరుతో దూషించుకోవడం అనేది సమాజంలో మరింత విద్వేషానికి దారితీస్తుంది. ప్రజలకు రోల్ మోడల్స్‌గా ఉండాల్సిన ప్రజాప్రతినిధులే ఇందుకు కారణమవ్వడం విచారకరం. సభలు సజావు గా సాగాలంటే కేవలం చట్టాలు, నిబంధనలు సరిపోవు; ప్రజాప్రతినిధులలో నైతిక బాధ్యత, స్వీయ నియంత్రణ పెరగాలి. విమర్శలు విధానాలపై ఉండాలి కానీ వ్యక్తిగత జీవితాలపై, కులాలపైకాదు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాలను పక్కనబెట్టి, చట్టసభల గౌరవాన్ని కాపాడకపోతే, వ్యవస్థపై సామాన్య ప్రజలకు నమ్మకం సడలిపోయే ప్రమాదం ఉంది.
ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు తొలి రోజు నుంచే తీవ్ర ఉద్రిక్తతలకు వేదికగా మారాయి. సభ వెలుపల జరిగిన ఒక నిరసన కార్యక్రమంలో బీఆర్ ఎస్ ఎ మ్మెల్సీ తాతా మధు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి "కుల దూషణ" తోపాటు అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై సభలో తీవ్ర రచ్చ చెలరేగింది. ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి సదరు సభ్యుడిని కౌన్సిల్ నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఎ నిరోధిత భూముల వివాదంపై బిజెపి శాసనసభ్యులు స్పీకర్ పోడియంను ముట్టడించి నినాదాలు చేయడంతో, స్పీకర్ మార్షల్స్‌ను రంగంలోకి దించి వారి ప్లకార్డులను లాక్కోవాల్సిందిగా ఆదేశించారు. మరోవైపు నల్ల చొక్కాలతో అసెంబ్లీ బయట ఆందోళన చేస్తున్న బీఆర్ ఎస్ సభ్యులను పోలీసులు అడ్డుకోవడంతో, హరీష్ రావు సహా పలువురు నేతలు నిరసనగా చొక్కాలు విప్పి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఇక తమిళనాడు అసెంబ్లీలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా రణరంగాన్ని తలపిస్తున్నాయి. ముఖ్యమంత్రిగా సి. జోసెఫ్ విజయ్ బాధ్యతలు చేపట్టాక, చట్టసభ మరింత వేడెక్కింది. తాజా సమావేశాల్లో సీఎం విజయ్ గత డీఎంకే ప్రభుత్వంపై అవినీతి, ఈడీ దర్యాప్తు పత్రాలు మరియు సర్కారియా కమిషన్ నివేదికలను ప్రస్తావిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. దీనికి నిరసనగా ప్రతిపక్షనేత ఉదయనిధి స్టాలిన్ ఆధ్వర్యంలో డీఎంకే ఎమ్మెల్యేలు స్పీకర్ చాంబర్ మరియు సభలో తీవ్ర నిరసనలకు దిగారు. సీఎం వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగించాలని పట్టుబడుతూ డీఎంకే సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లగా, స్పీకర్ ఆదేశాల మేరకు మార్షల్స్ వారిని సభ నుండి బలవం తంగా నెట్టివేసి బయటకు పంపించారు.
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ గత కొన్ని సంవత్సరాలుగా దేశంలోనే అత్యంత వివాదాస్పద అసెంబ్లీ సెషన్లకు కేంద్రమైంది. ధరల పెరుగుదల, మద్యం మరణాలు మరియు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులపై జరిగిన గత చర్చల్లో అధికార, ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు పేపర్లు చింపి స్పీకర్ పైకి విసరడం, బూతులు తిట్టుకోవడం వంటివి జరిగాయి. ఈ రాష్ట్రాల్లో అసెంబ్లీల పనితీరును ఒక్కసారి అవలోకన చేసుకుందాం.

## ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చరిత్రలో విపక్ష సభ్యుల సస్పెన్షన్ల పర్వం ఒక నిరంతర ప్రక్రియగా, రాజకీయ వ్యూహ ప్రతివ్యూహాలకు వేదికగా మారిపోయింది. సభలో ప్రజా సమస్యలపై లోతైన చర్చలు జరగాల్సిన సమయంలో, మైకులు కట్ చేయడం, పోడియంలను ముట్టడించడం మరియు సభను స్తంభింపజేయడం వంటి కారణాలతో ప్రతిపక్ష సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం నిత్యకఅత్యమైంది.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా (గతంలో టీడీపీ లేదా వైఎస్సార్‌సీపీ), విపక్షాల గొంతు నొక్కడానికి సస్పెన్షన్ల అస్త్రాన్ని ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలు బలంగావినిపిస్తున్నాయి. టీడీపీ అధికారంలో ఉన్న కాలంలో (2014-19) అప్పటి ప్రతిపక్షమైన వైఎ స్సార్‌సీపీ ఎమ్మెల్యేలపై ఇటువంటి చర్యలే జరిగాయి. 2015 బడ్జెట్ సమావేశాల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వడం లేదని నిరసిస్తూ వెల్‌లోకి దూసుకెళ్లి నందుకు శ్రీకాంత్ రెడ్డి, కొడాలి నాని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా 8 మంది వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను మూడు రోజుల పాటు సభ నుండి సస్పెండ్ చేశారు. అంతేకాదు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన వ్యక్తిగత విమర్శలు, ప్రతిష్టను దెబ్బతీసేలా సాగిన చర్చలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత వివాదాస్పద ఘట్టాలుగా నిలిచాయి. ఆ ఐదేళ్ల కాలంలో ఆయన ప్రతిపక్ష నేత హోదాలో సభలో ఉండగా, అధికార తెలుగుదేశం పార్టీ నేతలు మరియు మంత్రులు ఆయనపై తీవ్ర స్థాయిలో వ్యక్తిగత అస్త్రాలను ప్రయోగించారు. 2017 మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నాటి ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల మంత్రి యనమల రామకఅష్ణుడు సభలోనే జగన్ మోహన్ రెడ్డిని "సైకో" గా అభివర్ణించారు. జగన్ వస్తున్న కుటుంబానికి "ఫ్యాక్షనిస్ట్" మరియు నేర నేపథ్యం ఉందంటూ ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా తీవ్ర వ్యాఖ్యలు చేశా రు.సభలో అధికార-ప్రతిపక్షాల మధ్య సవాళు ,, ప్రతిసవాళ్లు మితిమీరిన ఒకానొక సందర్భంలో, విపక్ష సభ్యుల వాకౌట్ మధ్య జగన్ ప్రవర్తనను ఖండిస్తూ అసెంబ్లీలో ఒక ప్రత్యేక తీర్మానాన్ని కూడా నాటి టీడీపీ ప్రభుత్వం ఆమోదించింది.జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టను ఆర్థికంగా, నైతికంగా దెబ్బతీయడానికి ఆయనపై ఉన్న సిబిఐ కేసులను ప్రధాన అస్త్రంగా వాడుకున్నారు."లక్షల కోట్లు అక్రమంగా ఆర్జించి, 16 నెలల పాటు జైలు జీవితం గడిపిన వ్యక్తి" అంటూ ప్రతి బడ్జెట్ మరియు సాధారణ చర్చల్లోనూ టీడీపీ మంత్రులు ఆయనపై వ్యక్తిగత దాడులు చేశారు. జగన్ బె యిల్ రద్దు అవుతుందని, ఆయన మళ్లీ జైలుకు వెళ్లడం ఖాయమంటూ సభలోనే ఎద్దేవా చేయ డం నాటి రోజుల్లో నిత్యకఅత్యమైంది. 2014 లో వైఎస్సార్‌సీపీ తరఫున గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలను, ముగ్గురు ఎంపీలను టీడీపీ తమ పార్టీలోకి చేర్చుకుంది. ఫిరాయించిన వారిలో న లుగురికి మంత్రి పదవులు కూడా ఇచ్చారు. ఈ ఫిరాయింపుదారులే సభలో జగన్‌కు ఎదురుకూర్చొని, ఆయన నాయకత్వాన్ని చేతకానితనంగా, "డిక్టేటర్" (రౌడీయిజం) ధోరణిగా విమర్శిస్తూ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడేవారు. రాజకీయాలతో సంబంధం లేని జగన్ వ్యక్తిగత కుటుంబ వ్యవహారాలను, బాబాయ్ (వైఎస్ వివేకానంద రెడ్డి) మరణం తదితర అంశాలను (2019 ఎన్నికల ముందు) సభలోకి తీసుకువచ్చి, ఆయన్ను నిందితుడిగా నిలబెట్టే ప్రయత్నాలు జరిగాయి. ఈ విపరీతమైన వ్యక్తిగత దూషణలు, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ కోడెల శివ ప్రసాద్ రావు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విసిగిపోయిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒక సంచలన నిర్ణయం తీసుకున్నారు. తమకు సభలో కనీస గౌరవం, మాట్లాడే హక్కు లభించడం లేదని ఆరోపిస్తూ 2017 నుండి అసెంబ్లీ సమావేశాలను పూర్తిగా బహిష్కరించారు."మళ్లీ ముఖ్యమంత్రిగానే ఈ సభలో అడుగుపెడతాను" అని శపథం చేసి సభ నుండి బయటకు వచ్చి,రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా సంకల్ప యాత్ర' (పాదయాత్ర) ప్రారంభించారు. చివరకు 2019 లో 151 సీట్ల భారీ మెజారిటీతో సీఎం అయ్యాకే ఆయన తిరిగి అసెంబ్లీలో అడుగుపెట్టారు.ఈ విధం గా 2014-19 కాలంలో సాగిన వ్యక్తిగత దూషణల పర్వమే.. ఆ తర్వాత 2019-24 లో వై ఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక చంద్రబాబు, ఆయన కుటుంబంపై జరిగిన ప్రతికార రాజకీయాలకు, వ్యక్తిగత దూషణలకు పునాదిగా మారిందని విశ్లేషకుల అభిప్రాయం.
వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో (2020-24) ధరల పెరుగుదల, మద్యం మరణాలు మరియు చంద్రబాబు నాయుడు అరెస్ట్ వంటి అంశాలపై నిరసనలు తెలిపినందుకు ప్రతి సెషన్‌లో నూ భారీగా టీడీపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు పడింది. 2023 బడ్జెట్ మరియు వర్షాకాల స మావేశాలలో ఏకంగా 11 నుండి 15 మంది టీడీపీ ఎమ్మెల్యేలను స్పీకర్ ఒకేసారి సస్పెండ్ చే శారు. స్పీకర్ పోడియంపై కాగితాలు చింపి వేయడం, మైకులు విరగ్గొట్టడం వంటి కారణాలతో కింజరాపు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు వంటి సీనియర్ నేతలు సైతం సభ నుండి బలవంతంగా బహిష్కరణకు గురయ్యారు. నవంబర్ 2020 లో వరద సహాయంపై చర్చ జరుగుతున్న సమయంలో, ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడుతో సహా 13 మంది టీడీపీ ఎమ్మెల్యేలను స్పీకర్ ఒక రోజు పాటు సభ నుండి సస్పెండ్ చేశారు. నాటి సభలో నిరసనగా చం ద్రబాబు స్వయంగా పోడియం ముందు కూర్చోవడం సంచలనం సఅష్టించింది. ఏపీ అసెంబ్లీలో గందరగోళం ఏ స్థాయికి చేరిందంటే, సభలో నిబంధనలను ఉల్లంఘించే సభ్యులపై 'ఆటోమేటిక్‌సస్పెన్షన్' విధిస్తూ తీర్మానాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకువచ్చింది. మార్చి 15, 2022 నాడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి ఈ ఆటోమేటిక్ సస్పెన్షన్ ప్రతిపాదనను సభలో ప్రవేశపెట్టారు. దీనిని నాటి స్పీకర్ తమ్మినేని సీతారాం రూల్స్ కమిటీకి పంపించి ఆమోదించారు. సభలో గీసిన గీత దాటి స్పీకర్ పోడియం వైపు రావడం, స్పీకర్‌ను చుట్టుముట్టి స్లోగన్లు ఇవ్వడం,సభా కార్యక్రమాలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడంఇలాంటి పనులు చేస్తే స్పీకర్ ఆదేశాలతో సంబంధం లేకుండా సదరు సభ్యులు 3 రోజుల పాటు ఆటోమేటిక్‌గా సస్పెండ్ అవుతారనే నిబంధనను తెచ్చారు. దీనివల్ల విపక్షాల నిరసన హక్కును పూర్తిగా కాలరాస్తున్నారని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ సస్పెన్షన్ల పర్వానికి, సభలో తగిన సమయం మరియు ప్రాధాన్యత లభించడం లేదనే అసంతఅప్తికి పరాకాష్టే "అసెంబ్లీ బహిష్కరణ". తమ సభ్యులను ఏకపక్షంగా సస్పెండ్ చేస్తున్నారని, కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ 2023 లో మిగిలిన సమావేశాలన్నింటినీ టీడీపీ మరియు కూటమి సభ్యులు పూర్తిగా బహిష్కరించారు. ఇటీవల ముగిసిన వర్షాకాల సమావేశాలలో తమ పార్టీకి కనీసం "ప్రధాన ప్రతిపక్ష హో దా" కూడా ఇవ్వలేదనే కారణంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతఅత్వంలోని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు పూర్తిగా దూరంగా ఉండిపోయారు. ఫలితంగా ప్రతిపక్ష సభ్యులపైసస్పెన్షన్ వేటు పడటం లేదా వారు సభను బహిష్కరించడం వల్ల, సభలో ఎలాంటి చర్చలు మరియు సవరణలు లేకుండానే ప్రభుత్వ బిల్లులు ఏకపక్షంగా పాస్ అవుతున్నాయి.మెగా డీఎస్సీ అక్రమాలు, నిరుద్యోగం, రైతుల సమస్యలపై చర్చ జరగాల్సిన విలువైన సమయం పరస్పర సస్పెన్ష న్లు, సభా వాయిదాలకే పరిమిత మవుతోంది. సభ సజావుగా సాగకపోవడం, సభ్యులను బయటకు పంపడానికి వందలాది మంది మార్షల్స్‌ను మోహరించడం వల్ల ప్రజలు కట్టిన పన్నుల డబ్బుబూడిదలో పోసిన పన్నీరవుతోంది. సస్పెన్షన్ అనేది చట్టసభ క్రమశిక్షణను కాపాడటానికి ఉప యోగించే ఆఖరి అస్త్రం కావాలి కానీ, విపక్షాల గొంతు నొక్కే రాజకీయ ఆయుధం కాకూడదు. సభలో అధికార పక్షం పెద్దమనసుతో విపక్షాల విమర్శలను స్వీకరించాలి, అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా సభా మర్యాదలను గౌరవిస్తూ నిరసన తెలపాలి. అప్పుడే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి పూర్వ వైభవం, ప్రజాస్వామ్యానికి నిజమైన గౌరవం లభిస్తాయి.

## తమిళనాడు

తమిళనాడు అసెంబ్లీకి 234 మంది సభ్యుల బలం ఉంది. ఇది ఏకసభ వ్యవస్థను కలిగి ఉంది. గతంలో ఇరుపక్షాల మధ్య సిద్ధాంతపరమైన, విధానపరమైన చర్చలకు వేదికగా ఉన్న ఈ చట్టసభ, ప్రస్తుతం తీవ్రమైన రాజకీయ కక్షలు, పరస్పర అవినీతి ఆరోపణలు, సభా బహిష్కరణలుమరియు మార్షల్స్ ప్రయోగాలతో నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా తమిళనాడు రాజకీ యాల్లో ఏర్పడిన సరికొత్త సమీకరణాలు, టీవీకే వర్సెస్ డీఎంకే మధ్య తీవ్ర సవాల్‌గా మార డంతో అసెంబ్లీలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశా ల్లో శాంతిభద్రతల క్షీణత, కస్టోడియల్ మరణాలపై ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ ప్రభుత్వాన్ని నిలదీయగా, ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ తీవ్రంగా స్పందించారు. "నేను సమాధానం చెప్పేటప్పుడు సభ నుండి ఎవరూ పారిపోవద్దు, ఇక్కడే కూర్చోండి" అంటూ గత వారం ప్రతిప క్షానికి ఓపెన్ ఛాలెంజ్ చేశారు. అన్నట్లుగానే సీఎం విజయ్ సభలో గత ప్రభుత్వాల నాటి సర్కారియా కమిషన్ నివేదిక, వీరాణం ప్రాజెక్ట్ స్కామ్ మరియు ఈడీ ఛార్జ్‌షీట్ పత్రాలను బయటకుతీశారు. గత డీఎంకే హయాంలో ప్రభుత్వ శాఖల (టీఏఎస్ ఎంఏసీ వంటివి) నిధులను "పార్టీ ఫండ్స్" గా మార్చేశారని, అందులో అప్పటి మంత్రులు, నేతలే లబ్ధిదారులని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ డీఎంకే ఎమ్మెల్యేలు ఒకేసారి స్పీకర్ జేసీడీ ప్రభాకర్ పోడి యంను చుట్టుముట్టి నినాదాలు చేశారు. సీఎం చేసిన ఆరోపణలను అసెంబ్లీ రికార్డుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ సభలోనే బైఠాయించారు. తమిళనాడు అసెంబ్లీలో ప్రతిపక్షాల నిరసనలు మితిమీరినప్పుడు మార్షల్స్ ప్రయోగం సర్వసాధారణమైపోయింది. సీఎం విజయ్ వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగించడానికి స్పీకర్ నిరాకరించడంతో డీఎంకే సభ్యులు సభా కాలాన్ని పూర్తిగా అడ్డుకున్నారు.దీనితో స్పీకర్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన మార్షల్స్, నిరసన తెలుపుతున్న డీఎంకే ఎమ్మెల్యేలను భౌతికంగా ఎత్తి, సభ నుండి బయటకు నెట్టేశారు. ఈ క్రమంలో పలువురు ఎమ్మెల్యేలకు, మార్షల్స్‌కు మధ్య తీవ్ర తోపులాట జరిగింది.దీనికి నిరసనగా డీఎం కే మరియు దాని మిత్రపక్షాలు సభను బహిష్కరించి బయటకు వచ్చాయి. తమిళనాడు అసెంబ్లీలో ఇటువంటి గందరగోళాలు కొత్తేమీ కాదు. గతంలోనూ చారిత్రాత్మక ఘర్షణలు జరిగాయి.
తమిళనాడు అసెంబ్లీ చరిత్రలోనే అత్యంత బ్లాక్ డేగా 1989 మార్చి 25ని పేర్కొంటారు. నాటి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకే మధ్య జరిగిన భౌతిక దాడిలో అప్పటి ప్రతిపక్ష నేత్రి జె. జయలలితపై దాడి జరిగింది. ఆమె చీరను లాగడం, మైకులువిసిరేయడం దేశవ్యాప్తంగా సంచలనం సఅష్టించింది. తాను మళ్లీ ముఖ్యమంత్రిగానే సభలో అడుగుపెడతానని శపథం చేసి ఆమె బయటకు వచ్చారు. జయలలిత మరణం తర్వాత ఎడప్పాడి పళనిస్వామి ప్రభుత్వం 2017లో ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానం సందర్భంగా అసెంబ్లీలో తీవ్ర హింస జరిగింది. డీఎంకే సభ్యులు స్పీకర్ కుర్చీని విరగ్గొట్టడం, కాగితాలు చింపడం చేశారు. అప్పుడు కూడా మార్షల్స్ వచ్చి స్టాలిన్‌తో సహా డీఎంకే ఎమ్మెల్యేలందరినీ బయటకు లాగేశారు.
ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన నేతలు, సభలో ప్రత్యర్థుల హావభావాలను అనుకరిస్తూ వెటకారం చేయడం పెరిగింది. అధికార పక్షం చేసే ఆరోపణలను రికార్డుల్లో ఉంచి, ప్రతిపక్షం ఇచ్చే కౌంటర్లను స్పీకర్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు సభపై నమ్మకాన్ని తగ్గిస్తున్నాయి.కోట్లాది రూపాయల బడ్జెట్ ఆమోదాలు, కొత్త సంక్షేమ పథకాల చర్చలు జరగకుండానే సభలు వాయిదా పడుతున్నాయి. తమిళనాడు అసెంబ్లీ ప్రస్తుత తీరు చూస్తుంటే, చట్టసభలు చట్టాలు చేయడానికి కాక కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రత్యర్థులపై "బురద చల్లుకునే" వేదికలుగా మారిపోయాయనేది స్పష్టమవుతోంది. ప్రజాస్వామ్యం బ్రతకాలంటే ఇరుపక్షాలు సభా మర్యాదలను పాటించడం అత్యవసరం.

## తెలంగాణ

తెలంగాణ శాసనసభ 119 మంది ఎన్నికైన సభ్యుల బలంతో దిగువ సభగా వ్యవహరిస్తోంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన కొత్తలో విధానపరమైన చర్చలకు నిలయంగా ఉన్న ఈ చట్టసభ, కాలక్రమేణా తీవ్ర రాజకీయ ఘర్షణలు, పార్టీ ఫిరాయింపుల వివాదాలు, స్పీకర్ పదవిని లక్ష్యంగా చేసుకోవడం మరియు సభ వెలుపల-లోపల తీవ్ర ఉద్రిక్తతలకు కేంద్రబిందువుగా మారింది. ప్రస్తుత సమావేశాల తొలిరోజునే సభ వెలుపల అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు (తాతా మధుసూదన్) చేసిన కొన్ని వ్యాఖ్యలు చట్టసభను కుదిపేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాటి సభలోనే ఈ అంశాన్ని తీవ్రంగా ఖండిస్తూ, సదరు సభ్యుడిని కౌన్సిల్ నుండి శాశ్వతంగా బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ వివాదం కాస్తా పోలీస్ కేసుల వరకు వెళ్లి, హైదరాబాద్ పోలీసులు బీఆర్ ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలను అరెస్ట్ చేశారు. అసెంబ్లీ లోపలే కాకుండా, అసెంబ్లీ ప్రవేశ ద్వారాల వద్ద కూడా అపూర్వమైన ఘర్షణలు చోటుచేసుకున్నాయి. వెయ్యి రోజుల పాలనో కాంగ్రెస్? వైఫల్యం చెందిందంటూ బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ 3వ నెంబరు గేటు వద్ద నల్లచొక్కాలతో జరిపిన నిరసన రణరంగంగా మారగా, అసెంబ్లీలో బీజేపీ సభను స్తంభింపజేసే వ్యూహాన్ని అనుసరించింది. రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఎ (నిషేధిత భూముల జాబితా) కింద సాధారణ పౌరుల భూములను చేర్చడం పై తక్షణమే చర్చ జరపాలని బిజెపి శాసనసభ్యులు స్పీకర్ పోడియంను ముట్టడించి ప్లకార్డులు ప్రదర్శించారు. స్పీకర్ పదే పదే నచ్చజెప్పినా వినకపోవడంతో, చివరకు మార్షల్స్ రంగంలోకి దిగి బీజేపీ సభ్యుల నుండి ప్లకార్డులను లాక్కుని వారిని అడ్డుకోవాల్సి వచ్చింది.
నిజానికి ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు 3 నెలల గడువు విధించింది. ఈ ఫిరాయింపుల అంశంపైనే సభలో ఎక్కువ సమయం వృథా అవుతోంది. గతంలో కేసీఆర్ వర్సెస్ రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కేటీఆర్ వర్సెస్ కాంగ్రెస్ మంత్రుల మధ్య చర్చల్లో "దుశ్శాసన సభ", "చరిత్రహీనులు" వంటి పదజాలాలు, వ్యక్తిగత దూషణలు సర్వసాధారణమయ్యాయి. నిరుద్యోగ భఅతి, ఆర్టీసీ విలీనం, ఫీ రీఇంబర్స్మెంట్ బకాయిలు వంటి అసలైన సబ్జెక్టులపై ప్రశ్నల సమయం గందరగోళాల వల్ల కొట్టుకుపోతోంది. తెలంగాణ సమాజం ఎంతో మేధోతనం, విచక్షణతో కూడుకున్నది. ప్రజాస్వామ్య దేవాలయంలో కూర్చునే ప్రతినిధులు ప్రజాసమస్యలపై నిర్మాణాత్మకమైన విమర్శలు, సమాధానాలు ఇచ్చుకోవాలి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం సభలను రణరంగాలుగా మార్చితే చట్టసభల పట్ల ప్రజల్లో ఉన్న గౌరవం పూర్తిగా క్షీణించే ప్రమాదం ఉంది.



నేటిధాత్రి®
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక



బుధవారం 09-09-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 148 రూ॥ 6.00




# Legislative assemblies turning into battlegrounds

- **Democratic values being trampled upon**
- **Personal insults replacing discussions on public issues**
- **Resorting to physical altercations for political mileage**
- **Declining political standards in southern states**
- **Caste-based slurs and profanity becoming commonplace**
- **Character assassination becoming the norm**
- **A situation where power matters more than public issues**
- **Abuse crossing all limits**
- **The unfortunate erosion of the dignity and decorum of the House**
- **Entering politics to shield illicit businesses**
- **Where is the room left for moral values?**
- **Silencing the public through vote-buying**







**Hyderabad, NetiDhathri :**
Legislative assemblies—once regarded as temples of Indian democracy—are today transforming into political battlegrounds. Instead of in-depth deliberations on public issues, unfortunate incidents such as mutual accusations, caste-based slurs, the use of profanity, storming the Speaker's podium, and the deployment of marshals have become routine occurrences. Recent developments, particularly in the assemblies of southern states like Telangana, Andhra Pradesh, and Tamil Nadu, are making a mockery of democratic values. Conducting assembly sessions incurs an expenditure of lakhs of rupees of public money daily. One can understand the nature of current legislative sessions by comparing them to an ideal assembly. In an ideal assembly, not only do in-depth discussions take place regarding unemployment, agrarian issues, education, healthcare, budget allocations, and bills—allowing for necessary amendments (such as the instance where 10 bills were debated over 82 hours during a past Telangana budget session)—but the Speaker also acts neutrally, granting equal opportunities to both the ruling and opposition parties. However, the situation today is vastly different. Personal attacks, caste-based politics, old feuds, uproar over party defections, frequent adjournments, shouting, the cutting off of microphones, and slogan-shouting have become commonplace. Speakers are being targeted, and allegations are being raised that they are unilaterally suspending opposition members. In the past, legislative bodies witnessed spirited debates and intellectual arguments; today, however, politics has degenerated into petty, vitriolic exchanges. Profanities and language reminiscent of street thugs are finding their way into the legislative records. Time that should be dedicated to questioning the government on genuine public issues—such as unemployment allowances, fee reimbursement arrears, and infrastructure development—is instead being consumed by political manoeuvring and mudslinging against opponents. Turning marshals—who are meant to maintain law and order—into physical instruments to stifle the opposition's voice or to counter their attempts to disrupt proceedings runs contrary to the spirit of democracy. Resorting to caste-based slurs within legislative bodies only fuels further hatred in society. It is regrettable that elected representatives, who ought to serve as role models for the public, are the ones responsible for this. Laws and regulations alone are insufficient for the smooth functioning of the House; elected representatives must cultivate a sense of moral responsibility and self-restraint. Criticism should focus on policies rather than personal lives or caste. If political parties do not set aside their self-interests and uphold the dignity of legislative bodies, there is a risk that the common people will lose faith in the system.

The ongoing monsoon session of the Telangana Assembly has been marked by high tension right from day one. A major uproar erupted in the House following allegations that BRS MLC Tata Madhu had made "casteist slurs" and inappropriate remarks directed at Assembly Speaker Gaddam Prasad Kumar during a protest outside the Assembly. Chief Minister Revanth Reddy demanded the member's permanent expulsion from the Council. Meanwhile, when BJP MLAs besieged the Speaker's podium and raised slogans over the dispute regarding 'prohibited lands' under Section 22A of the Registration Act, the Speaker deployed marshals and ordered them to confiscate the members' placards. Separately, police intercepted BRS members who were protesting outside the Assembly wearing black shirts; in a display of intense anger, several leaders—including Harish Rao—removed their shirts in protest.

The political atmosphere in the Tamil Nadu Assembly has also turned volatile, resembling a battlefield. The legislative proceedings heated up significantly after C. Joseph Vijay assumed office as Chief Minister. During the recent session, CM Vijay leveled scathing criticism against the previous DMK government, citing issues of corruption, ED investigation documents, and the Sarkaria Commission report. In protest against this, DMK MLAs, led by Leader of the Opposition Udhayanidhi Stalin, staged intense protests both in the Speaker's chamber and within the House. As DMK members rushed into the Well of the House demanding that the Chief Minister's remarks be expunged from the records, marshals—acting on the Speaker's orders—forcibly removed them from the chamber. Over the past few years, the Andhra Pradesh Assembly has become a focal point for some of the most contentious legislative sessions in the country. During previous debates on issues such as rising prices, alcohol-related deaths, and the skill development case, members from both the ruling and opposition parties engaged in unruly behaviour—including tearing up papers and hurling them at the Speaker, and trading verbal abuse. Let us take a look at the functioning of the Assemblies in these states.

## Andhra Pradesh

In the history of the Andhra Pradesh Legislative Assembly, the suspension of opposition members has become a recurring phenomenon and a battleground for political manoeuvring and counter-manoeuvring. At times when the House ought to be engaged in in-depth discussions on public issues, the suspension of opposition members—triggered by actions such as microphone cut-offs, storming the podium, and stalling proceedings—has become a routine affair. Regardless of which party holds power in the state (be it the TDP or YSRCP in the past), there are strong allegations that the weapon of suspension is being used to stifle the voice of the opposition. Similar actions were taken against MLAs of the then-opposition party, YSRCP, during the TDP's tenure (2014–19). During the 2015 budget session, eight YSRCP MLAs—including Srikanth Reddy, Kodali Nani, and Chevireddy Bhaskar Reddy—were suspended from the House for three days after rushing into the 'Well' of the House to protest against the lack of adequate speaking time allotted to Y.S. Jagan Mohan Reddy. Furthermore, personal attacks against Y.S. Jagan Mohan Reddy and debates aimed at tarnishing his reputation became highly controversial episodes in state politics. Throughout those five years, while he served as the Leader of the Opposition, leaders and ministers from the ruling Telugu Data Party (TDP) frequently launched fierce personal attacks against him. During the Assembly sessions held in March 2017, the then Minister for Finance and Legislative Affairs, Yanamala Ramakrishnudu, described Jagan Mohan Reddy as a "psycho" on the floor of the House. He made harsh, disparaging remarks about Jagan's character, citing the "factionist" and criminal background associated with his family. Amidst a heated exchange of challenges and counter-challenges between the ruling and opposition parties—and following an opposition walkout—the then TDP government even passed a special resolution in the Assembly condemning Jagan's behavior. The CBI cases pending against him were used as a primary weapon to damage Jagan Mohan Reddy's financial and moral standing. TDP ministers frequently launched personal attacks against him during budget and general discussions, labeling him "a man who amassed lakhs of crores illegally and spent 16 months in jail." It became a routine affair for them to mock him in the House, predicting that his bail would be cancelled and that his return to prison was inevitable. The TDP inducted 23 MLAs and three MPs who had won on YSRCP tickets into its own fold; four of these defectors were even awarded ministerial berths. These very defectors would confront Jagan in the House, criticizing his leadership as incompetent and dictatorial—accusing him of "rowdyism"—and making statements intended to tarnish his personal reputation. Attempts were made—prior to the 2019 elections—to cast Jagan as an accused by dragging his personal family matters and the death of his uncle (YS Vivekananda Reddy) into the House proceedings, despite these issues having no connection to politics. Exasperated by these extreme personal attacks and the failure of Speaker Kodela Siva Prasada Rao to take action against MLAs who had defected from the party, YS Jagan Mohan Reddy took a sensational decision. Alleging a lack of basic respect and the right to speak within the House, he completely boycotted Assembly sessions starting in 2017. Vowing to return to the House only as Chief Minister, he walked out and launched the 'Praja Sankalpa Yatra' (a statewide foot march). He finally re-entered the Assembly only after securing a massive majority of 151 seats and becoming Chief Minister in 2019. Analysts believe that the phase of personal attacks witnessed between 2014 and 2019 laid the groundwork for the retaliatory politics and personal vilification directed at Chandrababu and his family after the YSRCP came to power in 2019. During the YSRCP government's tenure (2020–24), large numbers of TDP MLAs faced suspension in every session for protesting against issues such as rising prices, alcohol-related deaths, and the arrest of Chandrababu Naidu. Notably, during the 2023 budget and monsoon sessions, the Speaker suspended as many as 11 to 15 TDP MLAs in a single instance. Senior leaders like Kinjarapu Atchannaidu and Nimmala Ramanaidu were forcibly evicted from the House for actions such as tearing up papers at the Speaker's podium and breaking microphones. In November 2020, during a discussion on flood relief, the Speaker suspended 13 TDP MLAs—including the then Leader of the Opposition, Chandrababu Naidu—from the House for a day. Chandrababu himself sitting in protest in front of the podium created a sensation at the time. The chaos in the AP Assembly reached such a level that the YSR Congress Party government introduced a resolution imposing 'automatic suspension' on members who violated House rules. On March 15, 2022, YSRCP Government Chief Whip Gadikota Srikanth Reddy introduced this automatic suspension proposal in the House; the then Speaker, Tammineni Sitaram, referred it to the Rules Committee and approved it. A rule was established stating that if members crossed the designated line towards the Speaker's podium, surrounded the Speaker while shouting slogans, or deliberately obstructed House proceedings, they would face automatic suspension for three days, independent of any specific order from the Speaker. Opposition parties lashed out, alleging that this move completely trampled upon their right to protest. The "Assembly boycott" represents the culmination of dissatisfaction regarding the repeated suspensions and the lack of adequate time and priority given to the opposition's concerns in the House. Alleging unilateral suspensions of their members and a denial of the opportunity to speak, TDP and alliance members completely boycotted all remaining sessions of 2023. Similarly, YSRCP MLAs led by Y.S. Jagan Mohan Reddy stayed away from the Assembly sessions entirely, citing the failure to grant their party the status of "Principal Opposition" during the recently concluded monsoon session. Consequently, due to the suspension of opposition members or their decision to boycott, government bills are being passed unilaterally without any debate or amendments in the House. Valuable time that should be dedicated to discussing issues such as Mega DSC irregularities, unemployment, and farmers' grievances is instead being consumed by mutual suspensions and repeated adjournments. The failure to conduct smooth proceedings and the deployment of hundreds of marshals to evict members result in a sheer waste of public money derived from taxes. Suspension should serve as a last resort to maintain legislative discipline, not as a political weapon to stifle the opposition's voice. The ruling party should show magnanimity by accepting criticism from the opposition, while the opposition, in turn, should register its protests while respecting the decorum of the House. Only then will the Andhra Pradesh Assembly regain its former glory and democracy receives true respect.

## Tamil Nadu

The Tamil Nadu Legislative Assembly has strength of 234 members and operates under a unicameral system. Once the House remained as a forum for ideological and policy-based debates, now frequently makes headlines due to intense political animosity, mutual allegations of corruption, walkouts, and the deployment of marshals. Tensions in the Assembly have peaked; particularly as new political equations have emerged, turning the rivalry between TVK and DMK into a fierce confrontation. During the ongoing Assembly session, when Leader of the Opposition Udhayanidhi Stalin questioned the government regarding the deterioration of law and order and custodial deaths, Chief Minister C. Joseph Vijay reacted strongly. Last week, he issued an open challenge to the opposition, stating, "No one should flee the House while I am answering; stay right here." True to his word, CM Vijay produced documents in the House—including the Sarkaria Commission report, details of the Veeranam project scam, and ED charge sheets—dating back to previous administrations. He alleged that during the earlier DMK tenure, funds from government departments (such as TASMAC) were diverted into "party funds," with ministers and leaders of that time being the primary beneficiaries. Angered by these remarks, DMK MLAs simultaneously surrounded Speaker JCD Prabhakar's podium and raised slogans. They staged a sit-in protest within the House, demanding that the allegations made by the Chief Minister be expunged from the Assembly records. The deployment of marshals has become a common occurrence in the Tamil Nadu Assembly whenever opposition protests escalate. When the Speaker refused to expunge CM Vijay's remarks from the records, DMK members completely disrupted the proceedings. Consequently, acting on the Speaker's orders, marshals physically lifted the protesting DMK MLAs and removed them from the House. A violent scuffle ensued between several MLAs and the marshals during this process. In protest against this, the DMK and its allies boycotted the session and walked out. Such chaotic scenes are not new to the Tamil Nadu Assembly; historic confrontations have occurred in the past as well.

March 25, 1989, is regarded as the darkest day in the history of the Tamil Nadu Assembly. During the budget speech that day, a physical altercation broke out between the ruling DMK and the opposition AIADMK, resulting in an attack on the then Leader of the Opposition, J. Jayalalithaa. The incidents—including the pulling of her saree and the hurling of microphones—caused a nationwide sensation. She left the House vowing to return only as the Chief Minister. Severe violence also erupted in the Assembly in 2017 during the vote of confidence moved by the Edappadi Palaniswami government following Jayalalithaa's death. DMK members broke the Speaker's chair and tore up papers; subsequently, marshals forcibly removed all DMK MLAs, including Stalin, from the House. There has been a rise in instances where leaders—who ought to be addressing public issues—instead resort to sarcasm and mimic the mannerisms of their opponents within the House. Allegations that Speakers retain accusations made by the ruling party in the official records while expunging counter-arguments from the opposition are eroding confidence in the legislature. Sessions are being adjourned without any discussion on multi-crore rupee budgets or new welfare schemes. The current state of the Tamil Nadu Assembly makes it evident that legislative bodies have transformed into arenas for "mud-slinging" at opponents for political gain, rather than forums for enacting laws. For democracy to survive, it is imperative that both sides adhere to the decorum of the House.

## Telangana

The Telangana Legislative Assembly functions as the Lower House with a strength of 119 elected members. While the House was initially a forum for policy-oriented debates following the state's formation, it has over time become a focal point for intense political clashes, controversies regarding party defections, attacks on the Speaker's office, and heightened tensions both inside and outside the chamber. On the very first day of the current session, remarks made by MLC Tata Madhu (Tata Madhusudan) outside the House, directed at Assembly Speaker Gaddam Prasad Kumar, caused a major stir. Chief Minister Revanth Reddy strongly condemned the comments during the session and demanded the member's permanent expulsion from the Legislative Council. The controversy escalated into police action, resulting in the Hyderabad Police arresting BRS MLCs Tata Madhu and Naveen Kumar Reddy. Unprecedented confrontations occurred not only inside the Assembly but also at its entrance gates. A protest organized by the BRS at Gate No. 3—where members wore black shirts to denounce the Congress government's alleged failure during its first thousand days in power—turned into a chaotic battleground, while the BJP adopted a strategy to stall the proceedings within the House. BJP MLAs stormed the Speaker's podium and displayed placards, demanding an immediate discussion on the inclusion of private citizens' lands in the list of prohibited properties under Section 22A of the Registration Act. Despite the Speaker's repeated appeals for order, the members refused to relent, eventually forcing marshals to intervene, confiscate the placards, and restrain the BJP legislators.

Notably, the Supreme Court has set a three-month deadline regarding disqualification petitions against ten MLAs who defected from the BRS to the Congress party following the elections. A significant amount of the House's time is being consumed by this issue of defections. Heated exchanges—whether previously between KCR and Revanth Reddy or currently between KTR and Congress ministers—are increasingly characterized by personal insults and derogatory terms like "Dushasana Sabha" (an assembly of misrule) and "charitrahinulu" (people devoid of historical standing). Consequently, the 'Question Hour'—intended for addressing substantive issues such as unemployment allowances, the RTC merger, and fee reimbursement arrears—is being lost amidst the ensuing chaos. Telangana society is known for its intellectual depth and discernment. Representatives seated in this temple of democracy ought to engage in constructive criticism and provide meaningful responses regarding public issues. Solely for political gain turning legislative sessions into battlegrounds risks severely eroding the public's respect for these legislative bodies.

# పలువార్డుల్లో మున్సిపల్ చైర్మన్ పర్యటన



▶▶అభివృద్ధి పనుల పరిశీలన.. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి...

**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపల్ పరిధిలోని 20,21వ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ మంగళవారం పర్యటించారు.20వ వార్డులో కొనసాగుతున్న నూతన డ్రైనేజీ,సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి,పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం 21వ వార్డులో చెట్లు మొలిచి,చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను పరిశీలించారు.ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి శ్రీనివాస్,21వ వార్డు కౌన్సిలర్ సుధమల్ల రమేష్,మున్సిపల్ కౌన్సిలర్లు కొయ్యాడ శ్రీనివాస్,బండి శ్రీధర్,మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి,సమన్వయ కమిటీ సభ్యులు ఏకు విద్యాసాగర్,మేరుగు శ్రీశైలం,బొచ్చు సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు



▶▶కుంకుమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు...

▶▶బస్టాండ్ కూడలిలో సంబరాలు..ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ..

**పరకాల, నేటిధాత్రి:** పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు చల్లా ధర్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పరకాల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా స్థానిక శ్రీ భవానీ సమేత కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లా ధర్మారెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.అనంతరం స్థానిక బస్టాండ్ కూడలిలో చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ధర్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చల్లా ధర్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పరకాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చల్లా ధర్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీ మహిళలకు స్వయం ఉపాధి సువర్ణావకాశం

▶▶మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్...

▶▶ఇందిరమ్మ కుట్టు మెషిన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...



**పరకాల, నేటిధాత్రి:** నిరుద్యోగ బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుట్టు మెషిన్ పథకాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ పిలుపునిచ్చారు.బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026,27 ఆర్థిక సంవత్సరానికి ఈ పథకం కింద కుట్టు మెషిన్ల కోసం అర్హులైన బీసీ మహిళల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళలు కుట్టు మెషిన్ ద్వారా స్వయం ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకునేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.కుట్టు పనిపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ బీసీ మహిళలు ఎలాంటి ఆలస్యం చేయకుండా సెప్టెంబర్ 15,2026లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం.అర్హత ఉన్న ప్రతి బీసీ మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ అన్నారు.

# గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



▶▶ఎక్సైజ్ సీఐ జయశ్రీని కలిసిన మోకుదెబ్బ నాయకులు....

**నర్సంపేట, నేటిధాత్రి:** గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నాయకులు కోరారు. నర్సంపేట నియోజకవర్గ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిద్దగోని జయశ్రీని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నాయకుడు అనంతుల రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.తాటి, ఈత చెట్లను నరికే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇతర కులాలకు గీత లైసెన్సులు ఇవ్వకుండా గౌడ కులస్థుల హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. గౌడ కులస్థులు దరఖాస్తు చేసుకున్న వారందరికీ వారం రోజుల్లో సభ్యత్వాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సీఐని కోరారు.గీత కార్మికుల జీవనోపాధికి తాటి, ఈత చెట్లే ఆధారమని, చెట్లను అక్రమంగా నరికివేయడం వల్ల వారి ఉపాధికి తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. గీత కార్మికుల హక్కులను కాపాడేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, సలహాదారు సోల్తి సారయ్యగౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కందుల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్‌గౌడ్, గంప రాజేశ్వర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు తాబేటి శ్రీనివాస్‌గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్యగౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు తడుక కొమురయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్.. దమ్ముంటే బహిరంగ చర్చకు రా

▶▶మంచిర్యాల డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి....

▶▶సింగరేణి పై నీతులు చెప్పొద్దు... పదేళ్ల పాలనపై శ్వేత పత్రం విడుదల చేయాలి....

▶▶కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్..



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలకు సమాధానంగా కాకుండా, ఆయన పదేళ్ల పాలనలో జరిగిన విషయాలను ప్రజలకు వివరిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ లు అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆధ్వర్యంలో సింగరేణి, చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.తాడిచర్ల-2 ఓసీ, ఆర్కే ఓసీ-2 ప్రాజెక్టులకు అనుమతులు సాధించడం, సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం, జైపూర్ పవర్ ప్లాంట్ విస్తరణ, రైల్వే సౌకర్యాల మెరుగుదల వంటి అంశాలను ప్రస్తావించారు. డీఎంఎఫ్టీ, మున్సిపల్, నియోజకవర్గ అభివృద్ధి నిధులతో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 72,600 ఉద్యోగాలు కల్పించామని, గత పదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బాల్క సుమన్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల భవిష్యత్తు, నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా అభివృద్ధిపై చర్చించాలని సూచించారు. బాల్క సుమన్ దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని, సింగరేణి పై నీతులు చెప్పొద్దని పదేళ్ల పాలన పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ స్టేట్ రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ ఎర్రబెల్లి రాజేష్, కొక్కుల సతీష్, రాజ్ కుమార్, బొద్దుల ప్రేమ్ సాగర్, అందుగుల మహేష్, పైడాకుల శ్రీనివాస్, నాగులు, మహిళా నాయకురాళ్ళు కొలిపాక దీప, దాసరి లక్ష్మి,శనిగారపుఅనూష ,లు పాల్గొన్నారు.

# గ్రామ సభలో తీర్మానం రోడ్డు వెడల్పు 48 ఫీట్లకు తగ్గింపు

▶▶గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్...



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుండి కోటగుళ్లు వైపుకు వెళ్లే రోడ్డు వెడల్పు 48 ఫీట్లుగా తీర్మానించినట్లు గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిధులు కేటాయించగా ఇటీవల పనులను ప్రారంభించారు. దీంతో అధికారులు రోడ్డు వెడల్పు 52 ఫీట్లుగా నిర్ధారించడంతో రోడ్డు వెంట ఉన్న దుకాణ సముదాయాలు, గృహ సముదాయాల యజమానులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి తమగోడు వెళ్లబోసుకున్నారు. దీంతో ఆయన అధికారులతో మాట్లాడి 48 ఫీట్లు ఖరారు చేశారు. అందులో భాగంగా మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రోడ్డు వెడల్పు అంశంపై గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభలో రోడ్డు వెడల్పును 48 ఫీట్లకు తగ్గిస్తున్నట్లు సర్పంచ్ రాధిక వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# గణపురం లో ఆర్ అండ్ బి రోడ్డు వెడల్పు 80 ఫీట్లకు తగ్గించండి

▶▶సర్పంచ్ కట్కూరి రాధిక...

▶▶కు దుకాణ యజమానుల వినతి....




**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలోని పరకాల ములుగు ఆర్ అండ్ బి ప్రధాన రహదారి వెడల్పును తగ్గించాలని దుకాణ సముదాయాల యజమానులు మంగళవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి కోటగుళ్ళకు వెళ్లే రోడ్డు వెడల్పు 52 ఫీట్ల నుండి 48 కి తగ్గించారని అదేవిధంగా ప్రధాన రహదారి ఆర్ అండ్ బి రోడ్డు వెడల్పు 100 ఫీట్లు కాగా ఆ రోడ్డును 80 ఫీట్లకు తగ్గించాలని సర్పంచ్ కు అందజేసిన వినతిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ స్పందిస్తూ ఈ విషయాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

▶▶కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం...



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపల్ పరిధిలోని స్థానిక 1వవార్డుకు చెందిన ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను వార్డు కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు దక్కడం పట్ల కౌన్సిలర్ వెంకటస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కౌన్సిలర్ పేర్కొన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకోవడం వారి అంకితభావానికి,సేవలకు దక్కిన గుర్తింపుగా అభివర్ణించారు.అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంతో విద్యార్థులకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను సన్మానించడం ద్వారా విద్యారంగంలో మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీత ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

# ప్రతి ఓటరూ తమ ఓటును కాపాడుకోవాలి

▶▶19వవార్డులో సర్ కార్యక్రమంపై అవగాహన గ్రామసభ...



**పరకాల, నేటిధాత్రి:** మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో 46,47 బూత్‌ల పరిధిలో సర్ కార్యక్రమంపై అవగాహన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ పాల్గొని, ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు. అధికారుల నుంచి అందిన నోటీసులకు తప్పనిసరిగా సమాధానం ఇచ్చి,అవసరమైన గుర్తింపు కార్డు వివరాలను బీఎల్ఓలకు అందించాలని కోరారు.కుటుంబ సభ్యుల ఓట్లను కూడా భద్రపరచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్, డీటీ సుమన్, ఆర్ఐ దామోదర్, పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒంటేరు శ్రవణ్‌కుమార్, బీఎల్ఓలు సునీత,మల్లికాంబ, బీఎల్ఏలు దుప్పటి రాజేష్, ఎండీ షఫీ, అర్జున్, సతీష్, 19వ వార్డు ప్రజలు, ఓటర్లు పాల్గొన్నారు.

# తాతా మధు రాజీనామా చేయాలి

▶▶ఇందిరమ్మ కమిటీ మెంబర్పసుల శ్రీనివాస్....



**పరకాల, నేటిధాత్రి:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఇందిరమ్మ కమిటీ మెంబర్,18వ వార్డు పరకాల టౌన్‌కు చెందిన పసుల శ్రీనివాస్ మండిపడ్డారు.అసెంబ్లీ స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు.తాతా మధు వ్యాఖ్యలకు కేసీఆర్ బాధ్యత వహిస్తూ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని పసుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.అంతేకాకుండా తాతా మధుతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయించి,పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అసెంబ్లీ స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందని,రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని పసుల శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# అధికారాన్ని చేజిక్కించుకోవాలనే దురుద్దేశంతో దౌర్జన్యాలు

▶▶పార్లమెంటరీ విధానాలు తెలియని వారికే పదవులా?

▶▶దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ దౌర్జన్యం తగదు...

▶▶తాతా మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన దళిత కాంగ్రెస్ నేత బాణాల శ్రీను...



**నర్సంపేట, నేటిధాత్రి:** అధికారాన్ని చేజిక్కించుకోవాలనే దురుద్దేశంతో బీఆర్ఎస్ నాయకులు దౌర్జన్యపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని దళిత కాంగ్రెస్ నేత బాణాల శ్రీను ఆరోపించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.మంగళవారం నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దళిత కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాణాల శ్రీను మాట్లాడారు. స్పీకర్‌పై అనుచిత పదజాలం ఉపయోగించడం పార్లమెంటరీ సంప్రదాయాలను, రాజ్యాంగ విలువలను అవమానించడమేనని అన్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అహంకారపూరితంగా వ్యవహరిస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత దారుణమని విమర్శించారు. పార్లమెంటరీ విధానాలపై అవగాహన లేని వ్యక్తులకు ఎమ్మెల్సీ వంటి పదవులు ఇవ్వడం బీఆర్ఎస్ అధినాయకత్వమే ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అంశమన్నారు.శాసనసభలో ప్రజలకు ఉపయోగపడే విధానాలను చర్చించి, చట్టాలు రూపొందించాల్సిన ప్రజాప్రతినిధులు రోడ్లపై బరితెగించి మాట్లాడటం సరికాదన్నారు. దళిత బిడ్డగా ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తాతా మధును తక్షణమే శాసన మండలి నుంచి భర్తరఫ్ చేయాలని, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులకు నిజంగా రాజ్యాంగంపై గౌరవం ఉంటే తాతా మధుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. దళితులను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసుల కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు.

▶▶**దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీ ఏమైంది?** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించిన కేసీఆర్ ఆ హామీ ఏమైందని బాణాల శ్రీను ప్రశ్నించారు. దళితులపై బీఆర్ఎస్ నాయకులకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే ముందుగా తమ పార్టీ వైఖరిని స్పష్టం చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదంటూ బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం అవాస్తవమని బాణాల శ్రీను అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం తదితర సంక్షేమ పథకాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాసి రవి, పొన్నాల మనిషా ప్రకాశ్,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మాదారపు చరణ్, కోనాపురం గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, పాత మగ్దుంపురం ఉప సర్పంచ్ అలువాల శ్రీనివాస్, నూనె పద్మ, గద్ద జ్యోతి, గద్ద వెంకటేశ్వర్లు, గొర్రె నవీన్, గద్ద సంజీవ, కొమ్ము వినయ్, మంద విజయ్, మంద రాజేష్, చేరుపెల్లి అభినవ్, తాళ్ల దయానంద్, శ్రీరామ్, అవినేష్, భాస్కర్, రాకేష్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డి పల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

▶▶సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి....



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో బి.శ్రీకాంత్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈ స్మార్ట్ కార్డులను రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత,రేషన్ డీలర్ తులసి,వార్డ్ మెంబర్లు గోపి శరత్ బాబు ప్రియాంక పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడులను ఖండిస్తున్నాం

▶▶బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్...

▶▶ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని ఖండిస్తూ అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన....





**నర్సంపేట, నేటిధాత్రి:** అసెంబ్లీ సాక్షిగా మహిళా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు మరికొంత మంది ఎమ్మెల్యేలపై జరిగిన దాడుల పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నర్సంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ తెలిపారు. అమ్మల్లారా.. అక్కల్లారా.. అయ్యల్లారా.. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడులవట్ల ఒక్కసారి ఆలోచించాలి..కార్మిక కర్షకులు,విద్యార్థి మేధావుల్లారా ఒక్కసారి గ్రహించాలని అని కోరారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అసెంబ్లీలో ప్రశ్నిస్తారని గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం దుశ్చర్యానికి దిగడం సిగ్గుచేటన్నారు.బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును పిడుగుద్దులు గుద్దుతున్న క్రమంలో అన్నమాటలను వక్రీకరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. అమలుకాని పథకాలను ప్రజల ముందుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి నీకు సిగ్గుఉంటే పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పక తప్పదని వెంకట్ నారాయణ గౌడ్ ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దాడి మహిళ ఎమ్మెల్యేపైనే కాదు.. తెలంగాణ మహిళల అందరిపై దాడి జరిగిందని నర్సంపేట మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుశ్యంత్ రెడ్డి అన్నారు. మహిళా ఎమ్మెల్యేపై పోలీసులు చేయి చేసుకున్న విధానం అది పోలీసులు చేసిన దాడి కాదు.. కాంగ్రెస్ పార్టీ చేసిన దాడిగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తమైతే మహిళా లోకం సహించేదిలేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తుగా క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయిడి రవీందర్ రెడ్డి, మండల శ్రీనివాస్,యువరాజు, దార్ల రమాదేవి, విజయ రాణి, నాయిని వేణు, దూపటి సంతోష్,భీరం నాగిరెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, పెండెం వెంకటేశ్వర్లు, డాక్టర్ విద్యాసాగర్, వాసం కరుణ, బండి ప్రవీణ్, తోటకూర సదానందం పలువురు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని విడిచిపెట్టారు.

# రాయపాడులో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు శిక్షణ



**ఆళ్లపల్లి, నేటిధాత్రి:** మండలంలోని రాయపాడు గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారి కుమార్‌రాజా ఆధ్వర్యంలో నేచురల్ మిషన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్)పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఎంపిక చేసి ఒక్కో రైతు ఎకరం వరకు పూర్తిగా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మొక్కజొన్న, పత్తి పంటలు నీటి ఎద్దడిని తట్టుకునేలా యూరియా 150 నుంచి 200 గ్రాములు ఒక ట్యాంకుకు లేదా నానో యూరియా 500 మి.లీ. ఎకరాకు, 19:19:19 ఎరువును ఒక కిలో ఎకరాకు స్ప్రే చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాయపాడు రైతులు, సేంద్రియ రైతు పాపారావు పాల్గొన్నారు

## డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన గండ్ర జ్యోతి

▸▸మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన ఘటనలకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని...

▸▸ప్రజా వేదిక అసెంబ్లీ సాక్షిగా అడ్డుకోవడం దుర్మార్గం...






**భూపాలపల్లి, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు,డిక్లరేషన్లలో ఇప్పటి వరకు ఏదీ అమలు కాలేదని,హామీల అమలుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సెప్టెంబర్ 2 నుంచి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ చాతగాని ప్రభుత్వం స్పందించకపోవడంతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి బిఆర్ఎస్ మహిళలు కార్యకర్తలు అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి జయశంకర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రజా సమస్యలను లేవనెత్తేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను అడ్డుకున్న తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు హేయమైనచర్య, మహిళా ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే వారిపై పోలీసులతో దాడులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు. 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. ఈ వ్యతిరేకతను చూసి ప్రభుత్వం ఫ్రస్టేషన్‌కు గురవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్‌లోకి రావాలని ఒత్తిడి చేయడం, రాకపోతే కక్షపూరితంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజా ప్రతినిధులను గౌరవిస్తూ, అభివృద్ధి కోసం కలిసి పనిచేయాల్సిన ప్రభుత్వం రాజకీయ కక్షలకు పాల్పడటం సరికాదన్నారు. కక్షపూరిత రాజకీయాలు చేసిన వారు ఎక్కువకాలం నిలిచిన చరిత్ర లేదు ప్రజా నాయకులు ప్రజల కోసం పనిచేయాలి అందరినీ ప్రేమ, ఆప్యాయత, గౌరవంతో చూడాలి అని అన్నారు. మహిళా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి పై మరియు తదితర ప్రజా ప్రతినిధుల పట్ల వ్యవహరించిన తీరుపై ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల కోసం ప్రశ్నించిన ప్రజా ప్రతినిధులపై జరిగిన ఘటనలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్షమాపణ చెప్పాలి, లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో మా నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా చట్టం, న్యాయం వైపు నిలబడాలని కోరారు. ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మారుతుంటాయని, కానీ పోలీసులు తమ ఉద్యోగ బాధ్యతలను కొనసాగించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. రాజకీయ పార్టీలు మారుతాయి, ప్రభుత్వాలు మారుతాయి కానీ పోలీసులు తమ ఉద్యోగాల్లోనే ఉంటారు. కాబట్టి న్యాయం ఎటువైపు ఉంటే అటువైపు నిలబడి విధులు నిర్వర్తించాలి, అతి ఉత్సాహంతో వ్యవహరించడం మంచిది కాదు అని అన్నారు. అధికారం ప్రజలకు సేవ చేయడానికి ఇచ్చిందే తప్ప ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి కాదని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు కూడా సమాన గౌరవం ఇవ్వాలని సూచించారు. మేము చెప్పిందే వేదం, మేము చెప్పిందే జరగాలి అనే ధోరణి ప్రజాస్వామ్యం లో చెల్లదు, అధికారం శాశ్వతం కాదు, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన తీర్పు ఇస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పాల్గొన్నారు

## తాత మధు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

▸▸దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వాక్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధుసూధన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని టేకుమట్ల మండల కేంద్రంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన నాయకులు అనంతరం దళిత ప్రజా సంఘాల నాయకులు ఎలుకటి రాజయ్య,మారపెల్లి మల్లేష్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా ఎన్నుకోబడిన ఎమ్మెల్సీ తాత మధుసూధన్ రాజ్యాంగం కల్పించిన అత్యున్నత పదవి అయినా అసెంబ్లీ స్పీకర్ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని అవమానించే విధంగా మాట్లాడటం అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు అని అన్నారు. స్పీకర్ ను అవమానించిన తాత మధుసూధన్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలి. లేనట్లయితే అతని శాసన మండలి సభ్యత్వం రద్దు చేస్తూ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరకొండ రాజయ్య, అంబాల రమేష్, నేరెళ్ల రామకృష్ణ, అంబాల అశ్వథామ,బచ్చల రామస్వామి, ఆరకొండ రాకేష్, సారయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం నిరాకరణ అప్రాజస్వామికం




**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్ మాట్లాడుతూ కేంద్ర కనీస వేతన సలహా బోర్డు పునర్వ్యవస్థీకరణలో సిఐటియు ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి లకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలకు మరో నిదర్శనం అన్నారు కార్మికుల కనీస వేతనాలు జీవన ప్రమాణాలకు సంబంధించిన కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకునే బోర్డులో ప్రధాన కార్మిక సంఘాలను పక్కన పెట్టడం అప్రాజస్వామికమని కక్షపూరితమైన చర్య అని ఆరోపించారు ప్రధాన కార్మిక సంఘాలను పక్కనపెట్టి తనకు అనుకూలమైన వారితో బోర్డును ఏర్పాటు చేసిందన్నారు తద్వారా కార్మిక హక్కులను అణిచివేయడానికి యజమానులకు అనుకూలమైన విధానాలను చట్టబద్ధం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు కార్మికుల కోడ్ పేరుతో కార్మిక హక్కులను హరించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కనీస వేతనాల నిర్ణయం ప్రక్రియలో కూడా కార్మిక హక్కులు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ కోసం నిరంతరం పోరాడుతున్న కార్మిక సంఘాల గొంతును నొక్కి వేయడానికి ప్రయత్నిస్తుందన్నారు ఈ కార్మిక వ్యతిరేక నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు కార్పొరేటు అనుకూల విధానాలను వీడనాడి కార్మికుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు అంతా హక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ నిరసన కార్యక్రమంలో రాజేందర్ గట్టు శంకర్ రాజయ్య గడ్డం ప్రభాకర్ రమేష్ లక్ష్మి మౌన తదితరులు పాల్గొన్నారు

## తాతా మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రామడుగు మండల కాంగ్రెస్ ఆందోళన



**రామడుగు, నేటిధాత్రి:** తెలంగాణ శాసనసభ గౌరవాన్ని, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదవి ప్రతిష్ఠను కించపరిచే విధంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలకు నిరసనగా రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మరియు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామడుగు మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కడె శంకర్, యూత్ కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్, సర్పంచులు. గుమ్మడి మల్లేష్, మొయిజ్, మనీష్, బాల గౌడ్, బద్దం లక్ష్మారెడ్డి, ఎలుకపెల్లి లచ్చయ్య, జక్కుల బాబు, శేఖర్, కత్తి మధు, ఈశ్వర్, భువన్ గౌడ్, స్వామి, దిలీప్, అనిల్, శీను, రాజు, రాజేందర్, జబ్బర్, కనకయ్య, రాంరెడ్డి, మాధవరెడ్డి, ఎల్లయ్య, తడగొండ లక్ష్మణ్, హనుమంతు, నర్సింగ్ బాబు, మల్లేశం, రవి, పోచయ్య, వెంకటేష్ మాణిక్యం, మార్కెట్ కమిటీ పాలకవర్గం, సింగిల్ విండో పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి అడ్డుకోవడం హేయమైన చర్య



**పరకాల, నేటిధాత్రి:** బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అసెంబ్లీలో జరిగిన దాడి,ఎమ్మెల్యేలను సభలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ముఫీనా ఫాతిమా హమీద్,మాజీ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష గొంతును అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆమె విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులపై జరుగుతున్న దాడులు,అణిచివేత ధోరణిని ప్రజలు గమనిస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## చలో హైదరాబాద్‌కు ఉద్యోగుల కదలిక



▸▸సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న మహాసభ -- పోస్టర్ ఆవిష్కరించిన తహసీల్దార్ భూపతి...

**చందుర్తి, నేటిధాత్రి:** ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలైన PRC అమలు, 6 పెండింగ్ డీఏల విడుదల, CPS రద్దు తదితర సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని TGEJAC నాయకులు పిలుపునిచ్చారు. చందుర్తి MRO కార్యాలయ ఆవరణలో మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్‌ను మండల తహసీల్దార్ భూపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా DTF జిల్లా ప్రధాన కార్యదర్శి, TGEJAC నాయకులు వంగ తిరుపతి మాట్లాడుతూ.. LB స్టేడియంలో నిర్వహించే మహాసభకు చందుర్తి మండలం నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## దామెర పోలీస్ స్టేషన్‌ను వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ




▸▸ఫిర్యాదులపై సత్వర స్పందన ఉండాలి....

**పరకాల, నేటిధాత్రి:** దామెర పోలీస్ స్టేషన్‌ను వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శంక్వర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు రికార్డులు,కేసుల దర్యాప్తు పురోగతి,పెండింగ్ కేసులు,స్టేషన్ నిర్వహణను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడిన డీసీపీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని సూచించారు. నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని,శాంతిభద్రతల పరిరక్షణలో అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. డీసీపీ వెంట పరకాల ఏసీపీ సతీష్ బాబు,పరకాల రూరల్ సీఐ వై.సుధాకర్ రెడ్డి ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్




**జగిత్యాల, నేటిధాత్రి:** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జగిత్యాల వారి ఆధ్వర్యంలో జిల్లా లోని అన్ని కోర్టులలో తేదీ 12.09.2026 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ తగాదాలకు సంబందించిన కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ వెహికల్ చట్టం కు సంబందించిన కేసులు, బ్యాంకు కేసులు మరియు చిట్ ఫండ్ కేసులను ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించబడును. కావున కక్షి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని, తేదీ 12.09.2026 నాడు జాతీయ లోక్ అదాలత్ లో మీ యొక్క కేసులను పరిష్కరించుకోగలరని అధికారి మట్ట సరిత వివరాలు తెలిపారు.

## ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం



**యాదాద్రి,నేటిధాత్రి:** బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి గారిని హైదరాబాద్ వనస్థలిపురంలోని వారి నివాసంలో ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని బి.ఆర్.ఎస్. ఆలేరు నియోజకవర్గం తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రజా ప్రతినిధుల గొంతును అణచివేసేందుకు ఇలాంటి ముందస్తు అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును, ప్రజల తరపున ప్రశ్నించే హక్కును గౌరవించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి గారిని తక్షణమే, ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అలాగే, ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా భవిష్యత్తులో ఇలాంటి ముందస్తు అరెస్టులకు పాల్పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బి.ఆర్.ఎస్. ఆలేరు నియోజకవర్గం

## డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

▸▸ప్రజా తీర్పును అవమా నిస్తే.. ఆ ప్రజలే బుద్ధి చెప్పుతారు...

▸▸1000 రోజుల పాలనలో 6 గ్యారెంటీలు, 420 హామీలు, 3 డిక్లరేషన్లు ఏమయ్యాయి..?



**శాయంపేట, నేటి ధాత్రి:** శాయంపేటమండల కేంద్రం లోని కూడలి వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్త వుతున్నా ఎన్నికల సమ యంలో ఇచ్చిన 6 గ్యారెం టీలు, 420 హామీలు, డిక్లరే షన్లలో ఇప్పటి వరకు ఏదీ అమలు కాలేదని,హామీల అమలుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సెప్టెంబర్ 2 నుంచి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ కార్య క్రమాలు నిర్వహిస్తున్న ఈ చాతగాని ప్రభుత్వం స్పం దించకపోవడంతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన మం డల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రజా సమస్య లను లేవనెత్తేందుకు వెళు న్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ను, ఎమ్మెల్సీలను అడ్డుకు న్న తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, మహిళా ఎమ్మె ల్యేల పట్ల పోలీసులు వ్యవ హరించిన తీరు హేయమైన చర్య, మహిళా ప్రజాప్ర తిని ధులకు రక్షణ కల్పించా ల్సిన ప్రభుత్వమే వారిపై పోలీసులతో దాడులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు. 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిర్వహి స్తున్న నిరసన కార్యక్రమా లకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ప్రభు త్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతి రేకత పెరుగుతుంది. ఈ వ్యతిరేకతను చూసి ప్రభు త్వం ఆందోళనకు గురవు తోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధు లను కాంగ్రెస్‌లోకి రావాలని ఒత్తిడి చేయడం, రాకపోతే కక్షపూరితంగా వ్యవహరించ డం సరైన పద్ధతి కాదు. ప్రజా ప్రతినిధులను గౌరవిస్తూ, అభివృద్ధి కోసం కలిసి పనిచేయాల్సిన ప్రభుత్వం రాజకీయ కక్షలకు పాల్పడ టం సరికాదన్నారు. కక్ష పూరిత రాజకీయాలు చేసిన వారు ఎక్కువకాలం నిలిచిన చరిత్ర లేదు ప్రజా నాయకులు ప్రజల కోసం పనిచేయాలి అందరినీ ప్రేమ, ఆప్యాయత, గౌరవంతో చూడాలి అని అన్నారు.. ప్రజల సమస్యల కోసం ప్రశ్నించిన ప్రజా ప్రతినిధులపై జరిగిన ఘటనలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్షమాపణ చెప్పాలి, లేకపోతే ప్రజా స్వామ్య పద్ధతిలో మా నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోం మంత్రిగా విఫలమైన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాల్సిందే.

▸▸తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం...

▸▸మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్....





**కోదాడ, నేటిధాత్రి:** అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న బిఆర్ఎస్ అగ్ర నేతలు కేటీఆర్ హరీష్ రావు లతోపాటు మహిళా ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి సబితా ఇంద్రారెడ్డి లపై పోలీసుల దుశ్చర్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలం తోనే జరిగిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. మంగళవారం ఈ దుర్ఘటనను నిరసిస్తూ కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై నెలకొన్న తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఇదేమి రాజ్యం.. పోలీసు రాజ్యం.. కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కర్కశ ప్రభుత్వం. ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ప్లకార్డులు చేత బోని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యే లన్న కనీస గౌరవం లేకుండా పోలీసులతో ముఖ్యమంత్రి దాడి చేయించారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లిందని ఈ సంఘటనతో నిర్ధారణ అయిందని , హోం మంత్రిగా విఫలమైన రేవంత్ రెడ్డి తక్షణమేరాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ అనైతిక దానిని ఖండించాల్సింది పోయి పోలీసులను వెనకేసుకు రావడం పట్ల కుట్ర దాగి ఉందన్నారు. 14 సంవత్సరాలు అలుపెరగకుండా పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ ఫామ్ హౌస్ కు కాంగ్రెస్ గుండాలను పంపాడని ముఖ్యమంత్రిగా రేవంత్ ఒక్క నిమిషం కూడా పాలన చేసేందుకు అర్హుడు కాదని తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలన్నారు.. మహిళా ప్రజాప్రతినిధులకే భద్రత కల్పించలేని ఆయన ప్రజల భద్రత ఏం చూస్తాడని ఘాటుగా విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేల పై పోలీసుల అసభ్య ప్రవర్తన కౌరవసభను , దుశ్శాసనపర్వాన్ని గుర్తు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల్లో ఆచరణకు సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, ఈ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకే ముఖ్యమంత్రి ఉద్దేశపూర్వకంగా అసెంబ్లీలో సభను పక్కదారి పట్టిస్తున్నారని స్పష్టమవుతుందన్నారు... పదేపదే తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ పై అమానవీయంగా రేవంత్ రెడ్డి దుర్భాషలాడి ముఖ్యమంత్రి పదవి స్థాయిని దిగజార్చుతున్నాడన్నారు. కెసిఆర్ ను విమర్శిస్తే సూర్యుడిపై ఉమ్మివేసినట్లేనని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ నిరసన ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు బట్టు శివాజీ జానకి రామాచారి తాళ్లూరి శ్రీనివాస్ భూపాల్ రెడ్డి కందిమండ సత్యనారాయణ శీలం సైదులు మధుసూదన్ రెడ్డి దేవల నాయక్ జానీ పాషా ఎస్కే నయీమ్ చీమ నరేష్ భాగ్యమ్మ అబ్బు శ్రీకాంత్ క్రాంతి వెంకట్ ఉపేందర్ గౌడ్ బీ ఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నివాసంపై దాడికి పిలుపునిచ్చిన వారిని వదిలేసి.. రక్షణగా వెళ్తున్న మమ్మల్ని అడ్డుకోవడం దుర్మార్గం"



**యాదాద్రి, నేటిధాత్రి:** బూడిద బిక్షమయ్య గౌడ్ కేసీఆర్ గారి నివాసంపై దాడికి పిలుపునిచ్చిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకోకపోవడంపై మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ గారికి రక్షణగా, ప్రజాస్వామ్య పద్ధతిలో వెళ్తున్న తమను పోలీసులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం ఉండకూడదని స్పష్టం చేశారు. అరెస్టులు, నిర్బంధాలతో ప్రజల గొంతును, ప్రతిపక్ష పోరాటాన్ని అణచివేయలేరని అన్నారు. కేసీఆర్ నివాసంపై దాడికి పిలుపునిచ్చిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై అక్రమ నిర్బంధాలను వెంటనే నిలిపివేయాలి. చట్టం అందరికీ సమానంగా వర్తించేలా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ శాంతియుతంగా తమ నిరసనను తెలియజేయాలని, అన్యాయాన్ని ప్రశ్నించాలని బూడిద బిక్షమయ్య గౌడ్ పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీకి త్వరలో తెలంగాణ నుండి చావు డబ్బు తప్పదు

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు- భూక్య తిరుపతి నాయక్ హెచ్చరిక



**కరీంనగర్, నేటిధాత్రి:** కరీంనగర్ లోని శాంతినగర్ నందు ఇంటి చుట్టు పోలీసుల వచ్చి ముందస్తు అరెస్టులు పేరుతో కోత్తపల్లి మాజీ వైస్ ఎంపిపి భూక్యా తిరుపతి నాయక్ ను అరెస్టు చేయడం జరిగింది. ఈసందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుని ఇంటి ముందు డప్పు కొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడానికి తీవ్రంగా ఖండిస్తూ డప్పు కొట్ట వలసింది ప్రతిపక్ష నేత ఇంటి వద్ద కాదు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే ఓట్ల ద్వారా బుద్ధి చెప్పి డప్పు చప్పట్లు చేస్తారని హెచ్చరించారుబీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రానివ్వకుండా పోలీసులతో అడ్డుకోవడం, మహిళా శాసనసభ్యుల పట్ల అనుచితంగా వ్యవహరించి దాడి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ప్రజల గొంతుకగా నిలిచే ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ప్రజల తరపున ప్రశ్నించే గొంతును అణచివేయడం ఎవరి వల్ల సాధ్యం కాదనీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కు ఉందని, ఆహక్కును కాలరాయడం సరికాదనిముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ, మహిళా శాసనసభ్యుల గౌరవానికి భంగం కలిగించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, పదమూడు డిక్లరేషన్లు, నాలుగు వందల ఇరవై హామీలను వెంటనే అమలు చేయాలని ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## కాశీబుగ్గ జంక్షన్ అభివృద్ధి చేయాలి



వరంగల్, నేటిధాత్రి: వరంగల్ నగరంలోని కాశీబుగ్గ జంక్షన్‌ను మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం మేరకు విస్తరించి, గ్రీనరీ అభివృద్ధి చేయడంతో పాటు 'అంబేద్కర్ మార్గ్' బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను భాస్కర్ కోరారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జంక్షన్ అభివృద్ధి పనులను త్వరగా చేపట్టి, అంబేద్కర్ మార్గ్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఎస్ జి ఎఫ్ క్రీడలుప్రారంభం.



చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఉత్సాహంగా జరిగాయని క్రీడల చైర్మన్ మండల విద్యాధికారి కొడెపాక రఘుపతి తెలిపారు క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక వికాసానికి తోడ్పడుతాయని ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని పెట్టుకుని దాని దిశగా కృషి చేయాలని మాట్లాడడం జరిగింది క్రీడలు దేశభక్తిని పెంపొందిస్తాయని చిట్యాల ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడారు చిట్యాల మండల స్థాయి చిట్యాల మండల స్థాయి క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ సూదం సాంబమూర్తి మాట్లాడుతూ మండలంలో ఉన్న వివిధ పాఠశాలల నుండి 480 మంది క్రీడాకారులు కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు అని ఇందులో 120 మందిని జిల్లా స్థాయి క్రీడలకు పంపిస్తామని తెలిపారు క్రీడల కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు వేల్పుల రాజు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రఘుపతి, బొమ్మ రాజమౌళి పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు టి స్వరూపారాణి బండి ప్రసాద్ నూకల లింగయ్య గాజర్ల శ్రీనివాస్ ఉమా వెన్నెల శారద అశోక్ చెట్టి భాస్కర్ నరేష్ సంగా రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## బియ్యాన్ని త్వరగా అందించాలి





### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్....

మంచిర్యాల, నేటిధాత్రి: రైస్ మిల్లర్లు తమకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా బియ్యాన్ని త్వరగా అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం అంకుశాపూర్ గ్రామంలో గల సమత రైస్ మిల్ ను ఆకస్మికంగా సందర్శించి రైస్ మిల్లు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి సేకరించిన ధాన్యాన్ని సామర్థ్యానికి అనుగుణంగా రైస్ మిల్లులకు కేటాయించడం జరిగిందని, రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని మద్దికల్ గ్రామాన్ని సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ప్రతి రోజు తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని తెలిపారు. నీటి నిల్వలు లేకుండా శుభ్రపరచాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేయాలని, నిర్దేశిత విస్తీర్ణంలో నిర్మించిన ఇండ్లకు మాత్రమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామంలో కొంతమంది రైతులు వరి సాగు చేయడాన్ని గమనించి వారితో మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. పంట సాగుకు బోర్లు, చెరువు అందుబాటులో ఉండడంతో వరి సాగు చేస్తున్నామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్ లలో వివరాలు నమోదు చేస్తూ సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రీ సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆరేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, విచారణ కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచించారు. 6వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి స్వయంగా వారికి పాఠ్యాంశాలు బోధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని సందర్శించి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో మండల తహసిల్దార్ సదానందం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల, నేటిధాత్రి: మంగళవారం జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో గల ఈవీఎం గోదాంను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, గోదాం భద్రత, రక్షణకు సంబంధించిన అంశాలపై సమగ్ర నివేదికలను ఎన్నికల సంఘానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంలు, వీవీప్యాట్‌ల భద్రతకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై కూడా ఆరా తీశారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఈవీఎం గదులు, వీవీప్యాట్ గదుల్లో ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను రాజకీయ పార్టీ ప్రతినిధులతో పరిశీలించి, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, అర్బన్ తహసీల్దార్ రాం మోహన్, ఎన్నికల పర్యవేక్షకులు జ్యోతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత గంగిడి మోహన్‌రెడ్డి కుమార్తెకు డాక్టరేట్




నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట మండలం ముత్తోజిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంగిడి మోహన్‌రెడ్డి కుమార్తె డాక్టర్. జి. ప్రియదర్శిని రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి కెమిస్ట్రీ విభాగంలో పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవం--2026 సందర్భంగా ఆమె ఈ ఘనతను సాధించారు. కెమిస్ట్రీ విభాగంలో ఆమె చేసిన పరిశోధనకు డా. ఎం. వాసవి పర్యవేక్షకురాలిగా వ్యవహరించారు. డాక్టర్ ప్రియదర్శిని రెడ్డి డాక్టరేట్ పట్టా సాధించడంపై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆమె సాధించిన ఈ ఘనత ముత్తోజిపేట గ్రామానికి, గంగిడి మోహన్‌రెడ్డి కుటుంబానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులో పరిశోధన రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## దళిత స్పీకర్ పై పదజాలంతో దూషించడం సరికాదు

### జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ.



వీణవంక, నేటిధాత్రి: దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ను నోటి దురుసుతో పదజాలంతో అహంకార పూరితంగా దూషించిన ఎమ్మెల్సీ తాత మధు ను సస్పెండ్ చేయాలని, బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన నాటినుండి నాయకులు సహనం కోల్పోయి ఇష్టారీతిన మాట్లాడుతుంటే, కాంగ్రెస్ పార్టీ వారికి తగిన బుద్ధి చెబుతుందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ హెచ్చరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రెండున్నర ఏళ్ల తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కేటీఆర్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ,కేటీఆర్ పగటి కలలు కనడం ఆపి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని అన్నారు పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉంటుందన్నారు. బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అధికారులను బెదిరిస్తూ కాలయాపన చేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు చూపుతున్న మమకారం, ఆదరణకి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణలో తిరుగులేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశలో ముందుకు దూసుకెళ్తుందని అన్నారు.

## చలో ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలి:

### టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ బూరుగు రవి.



చిట్యాల, నేటిధాత్రి: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల హక్కుల సాధన కోసం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్ -- ఉద్యోగుల హక్కుల సాధన సభ"కు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ బూరుగు రవి పిలుపునిచ్చారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా చిట్యాల సబ్‌డివిజన్ కేంద్రంలో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల జేఏసీ భాగస్వామ్య సంఘాల బాధ్యుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బూరుగు రవి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలి. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు నెలకు రూ. 2,000 కోట్లు కేటాయించి బిల్లులన్నింటినీ పరిష్కరించా జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు, కార్మికుడు, పెన్షనర్ భాగస్వామి కావాలని, "చలో హైదరాబాద్" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి జయశ్రీ, మండల విద్యాశాఖ అధికారి కొడపాక రఘుపతి, యూటీఎఫ్ జిల్లా బాధ్యులు వెంకన్న, టీపస్ జిల్లా బాధ్యులు వెంకటరమణ, డీటీఎఫ్ జిల్లా బాధ్యులు శ్రీనివాసరెడ్డి, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా బాధ్యులు కర్నాజి, మెడికల్ ఎంప్లాయీస్ బాధ్యులు మురళీధర్ రెడ్డి, టీఎన్జీవో బాధ్యులు, పంచాయతీ కార్యదర్శుల ఫోరం బాధ్యులు దేవేందర్, గ్రూప్-4 ఉద్యోగుల సంఘం బాధ్యులు ఎం.డి. రహీం, అంగన్‌వాడీ కార్యకర్తల బాధ్యులు కవిత, ఆశా వర్కర్ల సంఘం బాధ్యులు సునీత, జీపీఓల సంఘం బాధ్యులు ప్రవీణ్ లతో పాటు వివిధ జేఏసీ భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. 'హక్కుల సాధన కోసం ఐక్యంగా కదలాలి -- సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి" అని నాయకులు పిలుపునిచ్చారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి....




గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత కల్వకుల చంద్రశేఖర రావు పై బహిరంగంగా మరణాన్ని కోరుతూ హింస చేయడానికి ప్రేరేపించేలా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ కుట్ర దారులపై భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్ 2023 లోని సెక్షన్లు 196, 351(3), 352,353, మరియు 61 కింద ఎఫ్ఐఆర్ నవెూదు చేయాలని కోరుతూ గణపురం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ప్రతిపక్ష నేతకు, బెదిరింపులు హింసకు ప్రేరేపించే చర్యల నుంచి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 8 న షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ చేసిన వ్యాఖ్యలు ఆర్ టీవీ ... ద్వారా ఉచితంగా ప్రచారం కావడంతో పాటు సోషల్ మీడియాలో కూడా ప్రచారంలో ఉన్నాయి కేసీఆర్ నివాసం వెలుపల వెయ్యి డబ్బులతో ర్యాలీ ఎందుకు నిర్వహిస్తున్నారని ఆయనను ప్రశ్నించగా ఆయన మీడియాతో ఇలా చెప్పారు "కేసీఆర్ ఈ రాష్ట్రానికి పట్టిన పీడ అందుకే అతని చావును కోరుకుంటున్నాం" అన్న మాటలను పరిగణలోకి తీసుకొని అతనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జులై 2026న కొల్లాపూర్ వేదికగా, 2025లో ప్రతిపక్షనేతపై హింసకు ప్రేరేపించే విధంగా మాట్లాడిన విధానాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఇతర కాంగ్రెస్ నాయకులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం కార్యక్రమంలో కర్ణాకర్ రెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీ నరసింహారావు, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఉడుత సాంబయ్య, పేరాల దవేందర్ రావు, హాఫీజ్, మామిండ్ల సాంబయ్య,పబ్బ రవీందర్, గాజర్ల చింటూ,వాజీద్, మోటం సింహాచలం, రత్న నవీన్, తదితరులు ఉన్నారు

## వెదురు సాగుతో రైతులు, మహిళా సంఘాలు అధిక లాభాలలు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి...



భూపాలపల్లి, నేటిధాత్రి: వెదురు సాగుతో రైతులు, మహిళా సంఘాలు అధిక లాభాలను ఆర్జించడంతో పాటు స్థిరమైన జీవనోపాధిని పొందవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం పలిమెల మండలంలోని దమ్మూరు, బూరుగూడెం ప్రాంతాల్లో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దమ్మూరు గ్రామంలో జరుగుతున్న ఫామ్ పాండ్ పనులను పరిశీలించి, పనుల నిర్వహణ, కూలీల హాజరు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫామ్ పాండ్ పనుల వద్ద రోల్‌కాల్‌ను తప్పనిసరిగా పాటించాలని, కూలీలకు మెరుగైన వేతన రేటు లభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫామ్ పాండ్లను సద్వినియోగం చేసుకుని వ్యవసాయంతో పాటు అనుబంధ జీవనోపాధి కార్యకలాపాలను చేపట్టాలని సూచించారు. అనంతరం దమ్మూరు గ్రామంలో నిర్వహించిన వీవో సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడారు. వెదురు సాగు ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. వెదురుకు మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే దీర్ఘకాలికంగా మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు సమూహాలుగా ముందుకు వచ్చి వెదురు సాగుతో పాటు ఇతర జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో ఎంపీడీవో సాయి పవన్, ఏపీవో రాజయ్య, ఏపీఎం రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు...



మంచిర్యాల, నేటిధాత్రి: జిల్లాలో వానాకాలం 2026-27 సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు చర్యలు తీసుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2026-27లో జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని, ధాన్యం కొనుగోళ్ల కొరకు సంబంధిత ఏజెన్సీలతో ముందస్తు సమావేశాలు నిర్వహించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితులలోనూ లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయరాదని, ఎత్తైన ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చదునుగా ఉన్న అనుకూల ప్రదేశాలను ఎంపిక చేసి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలకు తరచుగా అడిగే ప్రశ్నలుపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు, కొనుగోలు విధానం తదితర అంశాలపై రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన మౌలిక వసతులు, ఇతర అవసరమైన సదుపాయాలను ముందుగానే సమకూర్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్‌లో సింగరేణి ఆధ్వర్యంలో రాంలీలా నిర్వహించాలి

### బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి



శ్రీరాంపూర్, నేటిధాత్రి: దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలో రాంలీలా కార్యక్రమాన్ని సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఏబీకేఎంఎస్--బీఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బీఎంఎస్ నాయకులతో కలిసి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సింగరేణిలోని ఇతర ఏరియాల్లో దసరా సందర్భంగా యాజమాన్యం ఆధ్వర్యంలో రాంలీలా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విధంగానే శ్రీరాంపూర్ ఏరియాలోనూ నిర్వహించాలని కోరారు. రాంలీలా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియాన్ని కేటాయించాలని యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సింగరేణి కార్మికులు,వారి కుటుంబ సభ్యులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి రాజారాం కిరణ్ కుమార్,హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎర్రం తిరుపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి మిట్ట మధుకర్,పిట్ కార్యదర్శులు భంపల్లి రమేష్,కుమ్మరి చంద్రశేఖర్,కుంట రాజు,పిట్ సమన్వయకర్త కంపెల్లి తిరుపతి, సహాయ పిట్ కార్యదర్శి చల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంచిర్యాల నగర హిందూ ఉత్సవ సమితి నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



మంచిర్యాల, నేటిధాత్రి: మంచిర్యాల విశ్వనాథ ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మంచిర్యాల నగర హిందూ ఉత్సవ సమితి నూతన కార్యవర్గాన్ని జిల్లా సంఘచాలకులు డాక్టర్ బద్రినారాయణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది దేగ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కర్ణకంటి రవీందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు: ఇరుకుల సత్యనారాయణ,నరెడ్ల శ్రీనివాస్, బోయిని హరికృష్ణ,పాలమాకుల వెంకటరెడ్డి,పూజారి ప్రభాకర్, తూముల వెంకటేష్, రఘుపతిరావు,ఇరుకుల్ల రాజేశం. కోశాధికారులు: ముత్యాల కృష్ణ, కైరోదు సురేంద్రచారి. కార్యదర్శులు: రాముగారి శ్రీనివాస్,మల్కా ప్రతాప్,సందేశ్ గుప్తా,మణికంఠ,కొండ కార్తీక్, ఆకుల సంతు,కీర్తి నవీన్. గౌరవ సలహాదారులు: సుందర్ బల్లవ,కంకణాల భాస్కర్,కర్రె లచ్చన్న,తోట తిరుపతి, మోదంపురం వెంకటేశ్వర్లు,కందే బద్రినారాయణ. ఈ కార్యక్రమంలో నగర సహ కార్యవాహ బాపూజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మంచిర్యాల నగరంలో హిందూ పండుగలు,ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను సమష్టిగా నిర్వహిస్తూ హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గానికి పలువురు హిందూ సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## స్పీకర్‌ను అవమానిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి



మల్లాపూర్, నేటిధాత్రి: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై దుర్భాషలాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కా కమలాకర్ డిమాండ్ చేశారు. స్పీకర్ పదవిని అవమానించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. సభలో అభిప్రాయ భేదాలు సహజమే అయినా వ్యక్తిగత దూషణలకు తావు ఉండకూడదన్నారు. శాసనసభ గౌరవం, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు సభా మర్యాదలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మరిగడ్డలో 22 ఏళ్ల మహిళ అదృశ్యం

### కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు

చందుర్తి, నేటిధాత్రి: మరిగడ్డ గ్రామానికి చెందిన 22 ఏళ్ల మహిళ ఇంట్లో నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. అనంతరం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు బంధువుల ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, వారి ఫిర్యాదు మేరకు పోలీసులు ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహిళ ఆచూకీ కోసం పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

